ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -206 | పేజీలు - 8 వెల - 03/- | మంగళవారం 4 నవంబర్ 2025




## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

పులువురికి తీవ్ర గాయాలు

క్షతగ్రానలు ఆస్పత్రికి తరలింపు

మృతుల సంఖ్య పెరిగే అవకాశం



# దూసుకొచ్చిన మృత్యువు

**20 మంది మృతి**

### ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్





**రంగారెడ్డి, /నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళు _న్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. మిగతా 2లో.



## ప్రధాని దిగ్భ్రాంతి..

- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన
- ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున పరిహారం
- గాయపడిన వారికి రూ. 50 వేల ఆర్థిక సాయం
- చేవెళ్ల బస్సు ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- తనను తీవ్రంగా కలచివేసిందన్న ఏపీ ముఖ్యమంత్రి



2లో.

## బాధితులను ఆదుకోవాలి

ఘోర బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ స్పందన

ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొని 19 మంది మృతి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసీఆర్, కేటీఆర్

బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్



చేవెళ్ల **/నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతి చెందడం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసీఆర్ స్పందిస్తూ... ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారుమిగతాది 2లో...

## లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీ

పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు

ఎపిలో 20వేల కోట్ల పెట్టుబడులకు హిందూజా గ్రూపు అంగీకారం




అమరావతి,**నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)** లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీగా గడిపారు. పలువురు పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీలు అయ్యారు. ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తల తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరుసగా సమావేశాలు నిర్వహించారు.మిగతాది 2లో...

## పరిశోధనలే దేశ భవిష్యత్తు

### లక్ష కోట్ల నిధిని ప్రారంభించిన ప్రధాని మోదీ

- భారత్ మండపంలో ఎస్టిక్ 2025 సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ
- మహిళల క్రికెట్ జట్టు, ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు
- ప్రైవేటు రంగంలోనూ పరిశోధనలను ప్రోత్సహిస్తామన్న మోదీ
- మూడు రోజుల పాటు కొనసాగనున్న సైన్స్ అండ్ టెక్నాలజీ సదస్సు



**నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)**దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు భారీ ప్రోత్సాహం అందిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ (ఎస్టిక్) 2025'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ శాస్త్ర, సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో రూ. లక్ష కోట్ల 'పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల (%=ఙ×%) పథకం' నిధిని కూడా ఆయన జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... తొలుత భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయం గురించి ప్రస్తావించారు. వారి అద్భుత ప్రదర్శనకు దేశం గర్విస్తోందని, యావత్ జట్టుకు తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. మిగతాది 2లో...

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో రాజకీయం తగదు

- టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్న రేవంత్ రెడ్డి
- టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శ



2లో.

## జోగి బ్రదర్స్ నెల్లూరు జైలుకు తరలింపు

భారీబందోబస్తు మధ్య తరలించిన పోలీసులు



అమరావతి,**నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)** కల్తీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన బ్రదర్ రామును నెల్లూరు సెంట్రల్ జైలుకు పోలీసులు సోమవారం తరలించారు. తెల్లవారుజామున న్యాయాధికారి రిమాండ్ విధించిన అనంతరం జోగి రమేశ్ ఆయన సోదరుడు రామును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.మిగతాది 2లో...

## ఏపీకి పెట్టుబడుల జాతర...

రూ.9.8 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం: మంత్రి నారా లోకేశ్

విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు

రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా 410 ఒప్పందాలు

రాష్ట్రంలో 7.5 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వ అంచనా

ఇది ప్రజలు, ప్రభుత్వం, పరిశ్రమల మధ్య త్రైపాక్షిక భాగస్వామ్యం అన్న లోకేశ్

సదస్సుకు హాజరుకానున్న కేంద్ర మంత్రులు, 45 దేశాల ప్రతినిధులు



# పరిశోధనలే దేశ భవిష్యత్తు..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, నిన్న ఇస్రో ప్రయోగించిన జీశాట్–7ఆర్ కమ్యూనికేషన్ ఉపగ్రహం విజయవంతం కావడంపై శాస్త్రవేత్తలను అభినందించారు.దేశంలో పరిశోధన, అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పించేందుకే రూ. లక్ష కోట్ల ఆర్‌డీఐ ఫండ్‌ను ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించేందుకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్'కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఇప్పటికే ఆర్థిక నియమాలు, సేకరణ విధానాల్లో సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ దార్శనికత వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. దశాబ్దాలుగా ప్రతిభ ఉన్నప్పటికీ మన శాస్త్రవేత్తలకు సరైన సౌకర్యాలు లేవని, కానీ మోదీ నాయకత్వంలో ఇప్పుడు వికసిత్ భారత్ దిశగా పయనిస్తున్నామని చెప్పారు. స్టార్టప్‌లు, గగన్‌యాన్, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సాధించిన ప్రగతితో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.నవంబర్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ 'ఎస్టిక్ 2025' సదస్సులో విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల నుంచి 3,000 మందికి పైగా ప్రతినిధులు, నోబెల్ గ్రహీతలు, శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత సహా 11 కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. యువ ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులను పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి, వారి ఆలోచనలకు సరైన వేదికను అందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో రాజకీయం తగదు

- **టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్న రేవంత్ రెడ్డి**
- **టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య**
- **బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శ**



నాగర్ కర్నూలు/**నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు.టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని అన్నారు. ఈ పనులపై రాజకీయం చేయవద్దని కోరారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు పనుల అంచనా విలువ రూ. 1,986 కోట్లు అని, రెండు దశాబ్దాల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే నాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయిందని చెప్పారు.
బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదన్నరేళ్లలో 10 కిలోమీటర్ల టన్నెల్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పెద్దగా కమీషన్లు రావని ఈ టన్నెల్‌ను పక్కకు పెట్టారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ అప్పుడు చూస్తూ ఊరుకున్నారని ఆరోపించారు. రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీరు అందేదని చెప్పారు. కృష్ణానది మీద చెపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.
బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు రూ. 1.86 లక్షల కోట్లు చెల్లించారని, ఆ మొత్తంలో కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ. 1.06 లక్షల కోట్లు చెల్లించారని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రాజెక్టులు నిర్మిస్తే, కేసీఆర్ మాత్రం ఏమీ నిర్మించలేకపోయారని మండిపడ్డారు.

# దూసుకొచ్చిన మృత్యువు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్–బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్‌లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## అతివేగం ప్రమాదాలకు కారణం అవుతోంది

### స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷–లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# బాధితులను ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన తీరు కలచివేసిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందడం, అనేక మంది గాయపడటం పట్ల సంతాపం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, బాధితుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రధాని దిగ్భ్రాంతి..

- **మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన**
- **తనను తీవ్రంగా కలచివేసిందన్న ఏపీ ముఖ్యమంత్రి**

**నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)**
రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సు, కంకర లారీ ఢీకొన్న ఘటనలో 19 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళుతున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ఘోర దుర్ఘటన జరిగింది.ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అదేవిధంగా గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందిస్తామని వెల్లడించారు. ప్రమాద వార్త తెలియగానే స్థానిక అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

**చంద్రబాబు దిగ్భ్రాంతి:** చేవెళ్లలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో బస్సు, టిప్పర్ డ్రైవర్లు సహా 19 మంది మరణించగా.. 42 మంది గాయపడ్డారు. క్షతగాత్రులకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇందులో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో మెరుగైన వైద్యం కోసం అధికారులు వారిని హైదరాబాద్‌లోని నిమ్స్, గాంధీ ఆస్పత్రులకు తరలించారు.

# జోగి బ్రదర్స్ నెల్లూరు జైలుకు తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

అయితే, కోర్టు ఆదేశాల మేరకు జోగి సోదరులని మధ్యాహ్నం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో జోగి బ్రదర్స్‌ను పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు తామే నకిలీ మద్యం వ్యవహారాన్ని వెలికి తీయించామని.. మేం లేకపోతే కూటమి ప్రభుత్వం నీరుగార్చేది అంటూ ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం యూనిట్, సీసాలను స్వాధీనం చేసుకున్న సమయంలో మాజీ మంత్రి జోగి రమేష్ అక్కడకు వచ్చి నానా యాగీ చేశారు. చివరకు ఆయన పాత్ర బయట పడడంతో ఆదివారం అరెస్టయ్యారు. గత నెల 6న ఇబ్రహీంపట్నంలోని జనార్దన్‌రావుకు చెందిన పాత ఏఎన్ఆర్ బార్‌లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేసి నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు చేశారు. ఆ సమయంలో జోగి.. తన అనుచరులను వెంటబెట్టుకుని అక్కడకు వచ్చారు. నానా హడావుడి చేశారు. నకిలీ మద్యం డంపు వెలుగులోకి వచ్చేందుకు తామే కారణమని చెప్పుకొచ్చారు. ఈ వ్యవహారంలో తనకున్న లింకులను దాచి పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించారు. పెద్దఎత్తున ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. నారా వారి సారా అంటూ చలోక్తులు విసిరారు. ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేయిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు లొంగుబాటుతో జోగి రమేష్ వ్యవహారమంతా బయటకు వచ్చింది. మద్యం తయారీ ముడిసరకులను స్వాధీనం చేసుకునే సమయంలోనూ ఎక్సైజ్ పోలీసుల విధులకు జోగి రమేష్ ఆటంకం కలిగించారు. చివరకు వారి ఫిర్యాదుతో ఆయనపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది.

# లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీ

(మొదటి పేజీ తరువాయి)

లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం భేటీ అయ్యారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతి, విశాఖపట్నంలలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేశారు సీఎం. 160 గిగావాట్లు గ్రీన్‌ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని వెల్లడించారు. అలాగే. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు వివరించారు ముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశిరచుకున్న మన లక్ష్యాలను వెల్లడించారు ముఖ్యమంత్రి. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్‌ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఇకపోతే యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందుజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. విశాఖలో హిందుజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ఎ÷–లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ఎ÷–లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, హిందుజా గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది.

# ఏపీకి పెట్టుబడుల జాతర...

## రూ.9.8 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం: మంత్రి నారా లోకేశ్

అమరావతి,**నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేస్తోంది. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్ఠాత్మక 'సీఐఐ భాగస్వామ్య సదస్సు'ను నిర్వహించనుంది. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలోకి రూ.9.8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, 7.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే దిశగా కీలకమైన 410 అవగాహన ఒప్పందాలు (%వీశీఖ%లు) కుదరనున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ సదస్సు కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా.. ప్రజలు, ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థల మధ్య ఒక బలమైన త్రైపాక్షిక భాగస్వామ్యానికి నాంది పలుకుతుందని స్పష్టం చేసింది.
ఈ సదస్సు వివరాలను ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ సదస్సు ఒక శుభారంభం (కర్టెన్ రైజర్) వంటిదని ఆయన అభివర్ణించారు. అభివృద్ధిని కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి విస్తరింపజేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రానికి వచ్చే ప్రతి పెట్టుబడి, యువత సాధికారతకు దోహదపడాలన్నదే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, "వేగాన్ని కోరుకునే కంపెనీలు, ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంటాయి" (%జశీఎజూఖఅఱవర్ ష్టఫ్ ఎష్ట్రశీశంవ ఱజూవవం, ఎష్ట్రశీశంవ~చాఅస్ట్రత్ఖ్రూతీఖ్వవంష్ట్ర%) అనే నినాదాన్ని ఆయన ఆవిష్కరించారు.
"ఈ సదస్సు మన ప్రజలు, మా ప్రభుత్వం, భవిష్యత్ ప్రణాళికలు కలిగిన కార్పొరేట్ సంస్థల మధ్య ఒక గొప్ప భాగస్వామ్యం. ఇక్కడ కుదిరే ప్రతి ఒప్పందం మన యువత కలలకు మేము ఇచ్చే హామీ. ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం అంటే వేగాన్ని, నమ్మకాన్ని, అవకాశాన్ని ఎంచుకోవడమే. తెలుగు వారి ఆత్మగౌరవం పునాదిగా, ప్రపంచ స్థాయి నాయకత్వం కోసం నిర్మించిన వేదిక ఇది" అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

### సదస్సు ముఖ్యాంశాలు, ప్రముఖుల హాజరు

ఈ రెండు రోజుల సదస్సులో మొత్తం 48 సెషన్లు జరగనున్నాయి. ఇందులో ఒక ప్లీనరీ, 27 టెక్నికల్ సెషన్లు, 3 స్టాండలోన్ సెషన్లు, 11 రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక సెషన్లు ఉంటాయి. జీ20 సభ్య దేశాలతో సహా 45 దేశాల నుంచి 300 మంది విదేశీ ప్రతినిధులు, 72 మంది అంతర్జాతీయ వక్తలు పాల్గొననున్నారు.
ఈ సదస్సు ప్రాధాన్యతను తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కీలక మంత్రులు హాజరు కానున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి, సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డా. జితేంద్ర సింగ్ వంటి ప్రముఖులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతు తెలపనున్నారు.
అంతేకాకుండా, ఒప్పందాలతో పాటు రాష్ట్రంలో వికేంద్రీకృత అభివృద్ధిని బలపరుస్తూ, 2.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా చేయనున్నారు.

### గత 16 నెలల ప్రగతి.. కంపెనీలు ఏపీని ఎందుకు ఎంచుకుంటున్నాయి?

గత 16 నెలల్లో తమ ప్రభుత్వం సాధించిన పారిశ్రామిక ప్రగతిని లోకేశ్ ప్రముఖంగా ప్రస్తావించారు. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.5 లక్షల కోట్లతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు కేవలం 14 నెలల్లోనే ఫాస్ట్–ట్రాక్ పద్ధతిలో అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు.
గూగుల్ సంస్థ విశాఖలో డేటా, ఏఐ హబ్ ఏర్పాటుకు సుమారు రూ.15 బిలియన్ల పెట్టుబడి పెట్టడం, బీపీసీఎల్ రిఫైనరీ విస్తరణకు రూ.1 లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కోసం రూ.1.65 లక్షల కోట్లు కేటాయించడం వంటివి రాష్ట్రంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. దేశంలోని టాప్–10 సోలార్ తయారీదారులలో ఐదు కంపెనీలు తమ కార్యకలాపాల విస్తరణకు ఏపీని ఎంచుకున్నాయని తెలిపారు.

## వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి
# 20 వేల కోట్ల నిధులు కేటాయించాలి

**ఏఐవైఎఫ్ డిమాండ్**

**వేదవతిఅ,గుండ్రేవుల,ఆర్డీఎస్ కుడికాలువ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి**

**జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 3)**
కర్నూలు జిల్లా వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోకుండా సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల కేటాయింపుతో పాటు పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా వ్యాప్తంగా ధర్నా జరిగింది.
ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షుడు బి. నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇ. శ్రీరాములు, కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ "ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని అయిన కర్నూలు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాగా మిగిలిపోయింది. ఎన్నికల సమయంలో నాయకులు ప్రాజెక్టుల గురించి మాట్లాడుతారు, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోతారు," అని ఆవేదన వ్యక్తం చేశారు.




వైసీపీ పాలనలో ప్రారంభమైన వేదవతి ప్రాజెక్టుకు నిధులు లేకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడిచినా ప్రాజెక్టులు కొనసాగకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.ప్రజాప్రతినిధులు ప్రాజెక్టులను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని, జిల్లాలో వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునే ప్రాజెక్టులు లేక వలసలు ప్రారంభమయ్యాయని తెలిపారు.
ఏఐవైఎఫ్ నేతలు ఈ సందర్భంలో పలు డిమాండ్లు ఉంచారు:కర్నూలు జిల్లా అభివృద్ధికి ?20,000 కోట్ల ప్రత్యేక నిధుల కేటాయింపుపెండింగ్‌లో ఉన్న వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడికాలువ ప్రాజెక్టుల పూర్తిపత్తికొండలో టమోటా జ్యూస్ పరిశ్రమ, ఎమ్మిగనూరులో టెక్స్టైల్స్ యూనిట్, ఆలూరులో జింకల పార్క్, ఆదోనిలో మూతబడిన పరిశ్రమల పునరుద్ధరణఓర్వకల్లు పారిశ్రామిక హబ్లో స్థానిక యువతకు 75% ఉద్యోగాల కోసం జీవో విడుదలపాలకులు ఈ డిమాండ్లపై స్పందించకపోతే, కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని ఏఐవైఎఫ్ నేతలు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, చంటి, అఖిల్, కృష్ణ, సురేంద్ర యాదవ్, రసూల్, నాగేశ్వరరావు, ప్రభాకర్, కాసిం, వీరయ్య, రాజ్‌కుమార్, గౌస్, ప్రశాంత్, అంజి, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 3)**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 97 ఫిర్యాదులు ఈ రోజు కార్యక్రమంలో స్వీకరించబడ్డాయి.కర్నూలు మిలిటరీ కాలనీ వద్ద కరెంట్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని నంద్యాలకు చెందిన దుర్గప్రసాద్ రూ.1.80 లక్షలు తీసుకొని మోసం చేశాడని నూతనపల్లెకు చెందిన లక్ష్మీనారాయణ ఫిర్యాదు.కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం వద్ద తన హొండా షైన్ బైక్ దొంగతనం జరిగిందని, బైక్‌ను వెతికి న్యాయం చేయాలని ఈ.తాండ్రపాడు గ్రామానికి చెందిన బొల్లెద్దుల వెంకటసాయి కృష్ణ వినతి.తన పొలంలో పండించిన 220 ప్యాకెట్ల పత్తి ఎత్తుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆలూరు దిన్నె గ్రామానికి చెందిన వీరభద్ర ఆచారి విజ్ఞప్తి.కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న తన తల్లి ఆచూకి తెలియదని ప్రకాశం జిల్లా కంబం గ్రామానికి చెందిన సత్యనారాయణ ఫిర్యాదు. ప్రేమ వివాహం తరువాత భర్త నుండి ప్రాణహాని ఉందని ఈ.తాండ్రపాడు గ్రామానికి చెందిన రాజకుమారి ఫిర్యాదు. కర్నూలు షరాఫ్ బజార్‌కు చెందిన నగేష్, ప్రవీణ్ అనే వ్యక్తులు రూ.10 లక్షలు అప్పుగా ఇచ్చి, 22 తులాల బంగారం తాకట్టు పెట్టించుకుని, తర్వాత దుకాణం మూసి కనిపించలేదని అశోక్‌నగర్‌కు చెందిన రమేష్ ఫిర్యాదు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తాం. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే మా లక్ష్యం, అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉపేంద్రబాబు, సిఐలు శివశంకర్, ఇబ్రహీం తదితర అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: ఏఐటీయూసీ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 3)**
కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న శాశ్వత, ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏఐటీయూసీ నేతలు విజ్ఞప్తి చేశారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, జిల్లా కార్యదర్శి పుల్లగం మద్దిలేటి, నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్, నగర ఉప ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, యూనియన్ నాయకుడు బాబూలాల్ తదితరులు ఈ రోజు



మున్సిపల్ కార్యాలయంలో అదనపు కమిషనర్ ఆర్జీ.వి. కృష్ణకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్. మునెప్ప మాట్లాడుతూ,కర్నూలు నగరం విస్తరణకు అనుగుణంగా అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించి, ప్రస్తుత సిబ్బందిపై ఉన్న పని భారం తగ్గించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అన్నారు.అలాగే పారిశుద్ధ్య కార్మికులకు వీల్‌బ్యారోలు, ఇతర అవసరమైన పనిముట్లు అందించడంతో పాటు, సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించిన కార్మికులకు ఎన్నికల భత్యాలు చెల్లించాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కొబ్బరి నూనె, సబ్బులు అందించాలని, 2023%-%24 సంవత్సరానికి సంబంధించిన యూనిఫాం కుట్టు కూలీలు ఇవ్వాలని, విధుల్లో మరణించిన ఔట్సోర్సింగ్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని తెలిపారు.ఇక శాశ్వత కార్మికులకు ఏపీ ఎల్ఐసీ బాండ్లు, పెండింగ్‌లో ఉన్న 8, 16, 24 సంవత్సరాల సెలెక్షన్ గ్రేడ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు."ఈ న్యాయమైన కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించకపోతే, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతాం,అని నేతలు హెచ్చరించారు.

## శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానం ఉండి లెక్కింపు

**కొత్తూరు సుబ్రహ్మణేశ్వర స్వామి వుండి లెక్కింపు. 24.69 లక్షల రాబడి**

**పాణ్యం, ప్రతినిధి,03,నవంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**ప్రముఖ శైవ క్షేత్రము, పాణ్యం. మండలం. కొత్తూరు గ్రామంలో వెలసి శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు స్వామి వారి భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలు సోమవారం నిర్వహించిన వుండి లెక్కింపు వల్ల రూ: 24 లక్షల 69 వేల 127 రూపాయలు రాబడి. 10 గ్రాము 500మిల్లి గ్రాముల బంగారం, 747 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఇఓ యం. రామక్రిష్ణ తెలుపారు. ఈ ఉండి లేక్కపు



దేవాదాయశాఖ నంద్యాల డివిజన్ తనీఖ అధికారి పి హరిశ్చంద్రరెడ్డి పర్యావేక్షణలో నిర్వహించరు అని ఆయన తెలపారు. ఈ కార్యక్రమములో ప్రధాన అర్చకులు వీరయ్యస్వామి, గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి శివరామిరెడ్డి, అధకారులు,సుబ్బారెడ్డి,ట్రెజరీ వెంకటసుబ్బయ్య, నంద్యాల బాలాజ సేవా సమితి సభ్యులు శ్రీరామ సేవా ట్రస్ట్ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో కుష్టి వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబరు 3)**
సమిష్టి కృషితో కర్నూలును కుష్టి వ్యాధి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో కుష్టు వ్యాధి నిర్మూలన చర్యలపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్




మాట్లాడుతూ, ప్రజల్లో కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహలపై అవగాహన కల్పించి, బాధితులను గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు.ఈ నెల 17వ తేదీ నుండి నవంబర్ 30 వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్ (%ాజణజ%) కార్యక్రమం కింద వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ముందుగానే గుర్తించి, తక్షణ వైద్యసేవలందిస్తే అంగవైకల్యం రాకుండా నిరోధించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు, పట్టణ వార్డుల వరకు ప్రచారం విస్తరించి పకడ్బందీ సర్వే చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా కుష్టు, ఎయిడ్స్, టీ.బి. అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ మాట్లాడుతూ, మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని, ఈ మందులు అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2027 నాటికి దేశాన్ని కుష్టు రహిత భారత్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు డా. పి. లీనారెడ్డి, టి.హెచ్. వార్డు వైద్య అధికారి రెడ్డి బాబు, డిప్యూటీ పారామెడికల్ అధికారి టి. చంద్రశేఖర్ రెడ్డి, వై. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 28 అర్జీలు**

**టిడ్కో లబ్ధిదారులు పూర్తి డీడీ చెల్లించాలి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 3)**
ప్రజల ఫిర్యాదులు సమయానికి పరిష్కారమయ్యేలా అన్ని విభాగాలు కృషి చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ ఆదేశించారు. సోమవారం నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ఆయన మాట్లాడారు.
వివిధ విభాగాలకు సంబంధించిన 28 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రతి అర్జీని చట్టపరంగా, ప్రజా ప్రయోజన దృష్ట్యా తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.

**టిడ్కో లబ్ధిదారులు పూర్తి డీడీ చెల్లించాలి**
జగన్నాథగుట్టపై ఉన్న ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలకు సంబంధించి 365 చదరపు అడుగుల గృహానికి ?25,000, 430 చదరపు అడుగుల గృహానికి ?50,000 చెల్లించాల్సి ఉంటుందని టిడ్కో అధికారి పెంచలయ్య తెలిపారు.సగం మొత్తాన్ని చెల్లించిన లబ్ధిదారులు మిగతా మొత్తం కూడా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. పూర్తి రుణం పొందిన లబ్ధిదారులు ఆధార్ కార్డు, ఫోటోలను నగరపాలక కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. త్వరలో గృహాల కేటాయింపును పూర్తి చేయనున్నట్లు చెప్పారు.
డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్





చిన్నరాముడు, ఇంచార్జి ఎస్.ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా. నాగశివ ప్రసాద్, ఆర్ఓ స్వర్ణలత, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో ముఖ్యమైనవి**
జొహరపురం రోడ్డులోని మారుతి హోమ్స్ కాలనీ వద్ద చెట్టును నరికివేశారంటూ "ది కర్నూలు సిటి గ్రీన్ ఫోర్స్" అధ్యక్షులు బి. జయచంద్ర రెడ్డి, కార్యదర్శి వై. రాజేంద్ర ఫిర్యాదు చేశారు.విజయలక్ష్మి నగర్ వద్ద డ్రైనేజీ కాలువ మార్పు కోరుతూ బోనాల సుధాకర్, అబ్దుల్ రవుఫ్ తదితరులు విజ్ఞప్తి చేశారు.అబ్బాస్ నగర్ పార్కులో జిమ్ పరికరాల మరమ్మత్తులు కోరుతూ స్థానికులు ఎస్. రంగరెడ్డి, జయచంద్ర రెడ్డి విన్నవించారు.
35వ వార్డులో రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, వీధిదీపాల మరమ్మత్తులు చేపట్టాలని శివప్రసాద్, వెంకటరమణ తదితరులు విన్నవించారు.



గీత ముఖర్జీ నగర్ సచివాలయం కాలనీ సమీపంలో డ్రైనేజీ వ్యవస్థ సరిచేయాలని స్థానికులు మహబూబ్, మధు తదితరులు అభ్యర్థించారు.ఇందిరాగాంధీ నగర్లో డ్రైనేజీ కాలువ వేయాలని నరసింహారెడ్డి కోరారు.రెహ్మత్ నగర్, హైదర్ నగర్లో సీసీ డ్రైనేజీ నిర్మించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుల్లారెడ్డి, స్థానికులు ఉదయ్, యూసఫ్ తదితరులు విన్నవించారు.

# ప్రశ్నించినందుకే నా పై కేసు నమోదు చేశారు

**వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాంకర్ శ్యామల**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 3 )**
చిన్నటేకూరు బస్సు ప్రమాదంపై కూటమి ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టినందుకే తనపై కుట్రపూరితంగా కేసులు బనాయించారని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాంకర్ శ్యామల మండిపడ్డారు.
కర్నూలు డిఎస్పి కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో మీడియా ముందు శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.మద్యం తాగి డ్రైవింగ్ చేసిన డ్రైవర్ వల్ల బస్సు ప్రమాదం జరిగిందని చెప్పడమే



నేరమా? హైవే వెంట బెల్ట్‌షాపులు నడపనివ్వడం ఎందుకని ప్రశ్నించడమే తప్పా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు.ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టిన ప్రతిసారి తప్పుడు కేసులు పెట్టి బెదిరించడం ఇప్పుడు కొత్త పద్ధతిగా మారిందని ఆమె ధ్వజమెత్తారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కు తగ్గం. ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపం అని శ్యామల స్పష్టం చేశారు.
బస్సు ప్రమాదంపై తన ఇంటికి పోలీసులు నోటీసులు అందించినప్పుడు 10 ప్రశ్నలతో కూడిన లేఖలు ఇచ్చారని, తన ట్వీట్లు డిలీట్ చేయాలని ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపారు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక నోటీసులు పంపడం ఈ ప్రభుత్వ బలహీనతకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు.మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ధైర్యం, స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తాం. అబద్ధపు కేసులు పెట్టి ఆపలేరు అని ఆమె హెచ్చరించారు.
అంతకుముందు కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ నేతృత్వంలో శ్యామలపై 14 పాయింట్ల ప్రశ్నలతో విచారణ జరిగింది.

## మహానందిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పూజలు





**మహానంది, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్)**
మహానందీశుడి సన్నిధిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పూజలు నిర్వహించారు. కార్తీక మాసం రెండో సోమవారం ఆయన మహానందికి వచ్చారు. మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం స్థానిక కళ్యాణ మండపంలో ఆయనకు స్వామి, అమ్మవారి మెమెంటో, తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం వినాయక నందీశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు అక్కడ కార్తీక దీపం వెలిగించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వెంట కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మహానంది మండల పార్టీ కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి, పార్టీ మండల నాయకులు రవి స్వామి, శశికళారెడ్డి, తమ్మడపల్లె జనార్దన్ రెడ్డి, మహానంది సూరే హరినాథ్, రాజా, సుదర్శన్ రెడ్డి, పటాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి





**అనంతపురం రూరల్, నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జేఎన్టీయూ సమీపంలోని ఎల్ఐసి కాలనీలో సాయిబాబా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామమోహన్ గారి నూతన గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి హాజరయ్యారు. నూతన గృహ ప్రవేశానికి విచ్చేసిన మాజీ మంత్రికి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డికి ప్రిన్సిపాల్ రామమోహన్ కుటుంబ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా నూతన గృహంలో సత్యనారాయణ స్వామి చిత్రపటానికి అక్షింతలు వేసి స్వామిని మొక్కుకున్నారు. నూతన గృహ యజమాని రామమోహన్ కుటుంబ సభ్యులకు పల్లె రఘునాథ్ రెడ్డి, ఆయన కుమారుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ రామమోహన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక బహుమతిని అందజేశారు.

# పోక్సో కేసులో నిందితుడికి 5 ఏళ్ళు జైలు



**అనంతపురం క్రైమ్, నవంబర్ 03,( రిపబ్లిక్ న్యూస్ ):** బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి 5 ఏళ్ళు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ అనంతపురం జిల్లా పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు జడ్జి చిన్నబాబు సోమవారం సంచలన తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి : కోర్టు తీర్పు మేరకు... శ్రీ సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం మరువ పల్లి గ్రామానికి చెందిన ముడియం అమర్నాథ్ రెడ్డి (36) 2022 సం., ఏప్రిల్ 18 న హైదరాబాదు నుండి ఓ ప్రైవేట్ బస్సులో అనంతపురం వస్తున్నాడు. అర్ధరాత్రి రెండు గంటల దాటిన తర్వాత అదే బస్సులో ప్రయాణం చేస్తున్న ఐదేళ్ల మైనర్ బాలిక తన తల్లితోపాటు ప్రయాణం చేస్తోంది. అర్ధరాత్రి కావడంతో అందులోనూ అందరూ నిద్రలో ఉన్న సమయాన్ని పసిగట్టి 2.30 గంటల సమయంలో అమర్నాథ్ రెడ్డి మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయం గమనించిన తల్లి బస్సులోనే మందలించింది. అనంతపురం వచ్చాక మైనర్ బాలిక తల్లి మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అప్పటి మహిళ ఎస్సై సులోచన దర్యాప్తు చేపట్టి అనంతరం పోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జ్ ట్రైల్ కేస్ కోర్టుకు చార్జ్ షీట్ దాఖలు చేశారు. మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి సెక్షన్ 354 (ఏ) పోక్సో చట్టం సెక్షన్ 9,10 కింద కేసు నమోదు చేశారు. విచారణ తర్వాత కోర్టు నిందితుడిని దోషిగా తేల్చింది. అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి పోక్సో చట్టం సెక్షన్ కింద 9,10 కింద నిందితుడికి 5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 10 వేలు జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారు. బాధితురాలకు రూ.10 వేలు పరిహారం చెల్లించాలని తీర్పులో పేర్కొంది.

# రాష్ట్ర యాదవ సంఘ యువజన రాష్ట్ర కార్యదర్శిగా గురు ప్రసాద్ యాదవ్ నియామకం



**గుత్తి నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చెందిన గురు ప్రసాద్ యాదవ్ ను రాష్ట్ర యాదవ సంఘ యువజన రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. అఖిల భారత యాదవ జిల్లా మహాసభలో ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు మరియు యాదవ సంఘం నాయకులు గురు ప్రసాద్ యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గురు ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు కు యాదవ్ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం యాదవ సంఘం నాయకులు గురు ప్రసాద్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజశేఖర్ యాదవ్ అడ్వకేట్, ధనుంజయ యాదవ్, గుత్తి మండల యాదవ సంఘం సీనియర్ నాయకులు రామకృష్ణ గుత్తి, రామచంద్ర కొత్త పేట, టీసీ కంభయ్య, యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు ( శీనా 108 ), ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ఎస్ఎస్ పల్లి, కిట్టా ఇసురాళ్ల, ట్రెజరర్ ఓబయ్య మరియు కమిటీ మెంబెర్ రంగనాయకులు ఆర్ ఎం పి డాక్టర్ పాల్గొన్నారు.

# నందిగామలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో, ఇటీవల నూతనంగా ఎన్నికైన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ బోర్డు కమిటీ చైర్మన్ మరియు సభ్యులు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారిని శాలువాతో సన్మానించి, కొత్తగా ఏర్పడిన పాలకవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థాన అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవలపై అవగాహన


## టోల్ ఫ్రీ నంబర్ల పోస్టర్ల ఆవిష్కరణ



**అనంతపురం ఆత్మకూరు, నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**
ఆత్మకూరు మండలంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు లావణ్య, శ్రీవాణి ఆధ్వర్యంలో అత్యవసర సేవలకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన టోల్ ఫ్రీ నంబర్లపై సోమవారం అవగాహన కల్పించారు. ఇందుకు సంబంధించి రూపొందించిన పోస్టర్లను ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, తహసీల్దార్ లక్ష్మీ నాయక్, ఎంఈఓ నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ముఖ్యంగా చైల్డ్ హెల్ప్- 1098, మహిళా హెల్ప్ లైన్ - 181, పోలీస్- 100, అత్యవసర సేవలు - 112, అంబులెన్స్ - 108, ఆరోగ్య సూచనల కోసం - 104, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం - 1930, అగ్నిమాపక సర్వీసులు - 101, గ్యాస్ లీకేజీ ఫిర్యాదుల కోసం - 1906, రోడ్డు ప్రమాదాల సమయంలో సాయం కోసం - 1073 గురించి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తయారు చేయించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకొని, ఆలోచింపజేస్తున్నయని ఎంపీడీఓ లక్ష్మీనరసింహ తహసీల్దార్ నాయక్ కితాబునిచ్చారు. కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ దాస్, ఆర్. డబ్ల్యూ.ఎస్ ఏఈ శివకుమార్, మహిళా పోలీసు అనూరాధ పాల్గొన్నారు.

# భూములు ఆక్రమిస్తున్నారు కాపాడండి

## జాయింట్ కలెక్టర్ తో నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ సాకే హరి



**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్):**
పాపంపేటలో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని భూ బాధితుల నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మను నిజ నిర్ధారణ కమిటి సభ్యులతో కలసి పాపంపేట భూ బాధితులకు న్యాయం చేయాలని కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాపంపేట పొలంలో దాదాపు 130 సర్వే నంబర్లలో 932 ఎకరాల భూమి ఉందని అందులో 1910 నుండే భూ క్రయ, విక్రయాలు మొదలై 1964లో నెల్లూరు సెటిల్ మెంట్ జరిగిందని అప్పటి నుండి అనేక మంది చేతుల్లో భూములు మారాయన్నారు. చిరు ఉద్యోగులు బ్యాంకుల్లో రుణాలు పొంది ఇల్లు నిర్మాణాలు చేపట్టారని అటువంటి వారిని కబ్జాదారులు నిత్యం బెదిరిస్తూ లక్షల గుంజుతున్నారని వాపోయారు. వంద ఏళ్ళు తర్వాత వారుసులనే సాకు చూపి కాలి స్థలాలు మాత్రమే తీసుకుంటామని ఇల్లు కట్టుకున్నోళ్లతో లోపాయికారి ఒప్పందాలు చేస్తున్నారు. భూ వ్యాపార దళారీలు 22ఎకరాలు రిజస్టర్ జీపీ చేయించున్నారంటే అసలు సూత్రదారులను బయటకు లాగలన్నారు. గతంలో 14ఇల్లును కూల్చి 68సెంట్లు ఆక్రమించుకొని పాపం మూట కట్టుకున్నారు. ఇప్పుడు ఏకంగా గ్రామం మొత్తం 15 వేల ఇళ్ళును కాలి చేయించి కోట్లు కొళ్లగొట్టాలని జరుగుతున్న కుట్రలను నిజ నిర్ధారణ కమిటి అడ్డుకుంటుందన్నారు. ఇప్పటికే బాదితులను కలసి భూ మాపియాపై చర్చలు జరిపామని సమిష్టి పోరాటలతోనే పాపంపేట భూ బాదితులను కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో రాయలసీమ ప్రజా సమితి శంకర కుళ్లాయప్ప. బేడ బుడుగ జంగం అంజి. ఐఎఫ్ టీయూ దావీదు. ఎమ్మార్పిఎస్ గోవిందు. రాయల సీమ విద్య వంతుల వేదిక వెంకటేష్. నవ యువ సమాఖ్య విశ్వనాథ్. ఎస్సీ,ఎస్టీ జేఏసీ ధనుంజయ్య. సుంకన్న. నాగరాజు. మురళి తదితరలు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణానికి భూమి పూజ

## అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ -ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబు





**అనంతపురం కళ్యాణదుర్గం,నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల ముందు రోడ్లు నిర్మిస్తామని మాట ఇచ్చాం. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరలోనే చాలా వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రోడ్లు మంజూరు చేయించామని త్వరలోనే మరిన్ని రోడ్లు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం శెట్టూరు మండలం చెర్లోపల్లి ప్రధాన రహదారి నుంచి ఖైరేవు గ్రామానికి డీఎమ్ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన కోటి రూపాయల నిధులతో 1.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి స్థానిక నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు భూమి పూజ నిర్వహించారు. భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని గారికి గ్రామస్థులు ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా పంచాయితీలల్లో వైసీపీ సానుభూతి పరులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ గ్రామాల అభివృద్దే ద్యేయంగా పంచాయతీలకు నిధులు కేటాయించారన్నారు. గడిచిన ఐదేళ్లు పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారని నేడు పంచాయతీలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు. పీఎమ్ జీఎస్ గ్రాంటూ ద్వారా జిల్లాకు 39 రహదారులు మంజూరైతే అందులో కళ్యాణదుర్గం ప్రాంతానికి 24 రోడ్లు మంజూరు చేశారని, మన ప్రాంతం మీద ముఖ్యమంత్రి గారికి ఉన్న ప్రత్యేక అభిమానానికి నిదర్శనమన్నారు. అలాగే ఖైరేవు గ్రామంలో కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు మంజూరు అయ్యాయని, అదే గ్రామం నుంచి శెట్టూరు మండల కేంద్రానికి 6 కిలోమీటర్ల రోడ్డు కూడా మార్చి లోపు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ నెల 7 న సాయంత్రానికి ఐటీ, విద్యా శాఖ మంత్రి కళ్యాణదుర్గం చేరుకుంటారని ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు అందిస్తారని తెలిపారు. అందులో భాగంగా అదే రోజు సాయంత్రం నాయకులతో కలిసి సమావేశం నిర్వహించనున్నారు. తిరిగి 8న ఉదయం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కనకదాసు జయంతిలో పాల్గొని విగ్రహావిష్కరణ చేస్తారని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజలు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు వేల సంఖ్యలో తరలివచ్చి జన నీరాజనం పలకాలని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించున్నామని నియోజకవర్గ ప్రజలకు వాల్మీకి విగ్రహావిష్కరణ ఒక పండుగ అని ఎమ్మెల్యే తెలిపారు.

# బాలల సంరక్షణ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి

## సంరక్షణ కేంద్రాలన్నీ లైసెన్సు పొందాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ





**అనంతపురం కలెక్టరేట్ , నవంబర్ 03,(రిపబ్లిక్ న్యూస్ ):**
జిల్లాలో ప్రస్తుతం ఉన్న బాలల సంరక్షణ కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు తనిఖీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో బాలల సంరక్షణ కేంద్రాల జిల్లా స్థాయి సిఫారసు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డిపిఓ ఖలీల్, డిసిపిఓ మంజునాథ్ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలలో బాలలకు సక్రమంగా పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే ఆరోగ్య రక్షణ మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని 10 అర్హత కలిగిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్లకు సంబంధించి జిల్లాస్థాయి సిఫారసు కమిటీ ఆమోద చర్యలను తీర్మానించింది. గుంతకల్లు కేంద్రానికి సంబంధించి పూర్తిస్థాయిలో కేంద్రాన్ని తనిఖీ చేసి తగిన వివరాలతో తదుపరి కార్యాచరణ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి సమస్యలు లేకుండా బాలల సంరక్షణ కొరకు అవసరమైన మేరకు చర్యలుతీసుకోవాలనిజాయింట్ కలెక్టర్ సూచించారు ప్రస్తుతం జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లైసెన్స్ కొరకు 11 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో ఈరోజు 10 మందికి ప్రొవిజన్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నియమ నిబంధన మేరకు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. మిగిలిన గుంతకల్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ కు సంబంధించి దరఖాస్తును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా కేంద్రాల నమోదు కానీ పిల్లల సంరక్షణ కేంద్రాలు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. పిల్లల సంరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించ కూడదని పిల్లల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రాల పనితీరు మంచి వాతావరణంలో కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కేంద్రాల పనితీరు పై ఫిర్యాదులు రాకూడదని ఆయా కేంద్రాల నిర్వాణ సరిగా లేదని ఫిర్యాదులు వస్తే వాటిని రద్దు చేస్తామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

# తుఫాను ప్రభావిత రైతులకు అండగా ప్రభుత్వం

## -నష్టాలపై సమీక్ష చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 3: (రిపబ్లిక్ న్యూస్)**
ఇటీవల తుఫాను కారణంగా రైతులు ఎదుర్కొంటున్న నష్టాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రత్తి, మొక్కజొన్న, పెసలు వంటి పంటలను రైతు వారీగానమోదు చేసి, తగిన పరిహారం అందించేం దుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంగు మారిన వరినీ సైతం ప్రభుత్వం కొనుగోలు చేసేలా స్పష్టమైన సూచనలు ఇచ్చారు.
రైతులు మార్క్‌ఫెడ్ ద్వారా పెసలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మొక్కజొన్న కొనుగోలు త్వరిత గతిన ప్రారంభించాలన్న అభ్యర్థ నపై ఆమె సానుకూలంగా స్పందించారు. దీనిపైవ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న నాయుడు తో ఫోన్ ద్వారా మాట్లాడి, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి రైతు పక్కన నిలుస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హామీ ఇచ్చారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
మంగళవారం 4 నవంబర్ 2025

## భారత మహిళా క్రికెట్ జట్టుకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హృదయపూర్వక శుభాకాంక్షలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ విజేతగా వరల్డ్ కప్‌ను కైవసం చేసుకున్న భారత మహిళా క్రికెట్ జట్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హృదయపూర్వక అభినందన లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% "భారత మహిళా జట్టు చూపిన అద్భుత ప్రతిభ, కృషి, పట్టుదల భారత క్రీడా గౌరవాన్ని ప్రపంచ వేదికపై మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. ప్రతి భారతీయుడికి ఇది గర్వ కారణం. మహిళా క్రీడాకారిణు లు ప్రదర్శించిన పోరాటపటిమ దేశ యువతకుస్ఫూర్తిదాయకం. ఈ విజయం భారత క్రీడా చరిత్ర లో సువర్ణాక్షరాలతో నిలిచిపో తుంది" అని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో మరెన్నో అంతర్జాతీయ విజయాలను సాధించి భారతదేశ ప్రతిష్ఠను మరింతగా పెంచాలని ఆకాంక్షిం చారు. తంగిరాల సౌమ్య భారత మహిళా జట్టు క్రీడాకారిణులు, కోచ్ బృందం మరియు భారత క్రికెట్ బోర్డుకు అభినందనలు తెలుపుతూ, "ఈ విజయం భారత క్రీడా రంగానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది"అని అన్నారు.

## నందిగామలో 37 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం కాకాని నగర్ లో సోమవారం నాడు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ కార్యాలయంలో కూటమినేతల సమక్షంలో మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ.24 లక్షల 17 వేల 420 రూపాయలచెక్కులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ %-% "ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందు లను గుర్తించి సీఎం అందిస్తున్న సహాయనిధి అనేక కుటుంబా లకు బలమైన అండగా నిలుస్తోంది. ఈ సాయంప్రజలకు జీవనాధారంగా మారుతోంది. ప్రజల సమస్యలు పరిష్కరించ డంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధి దారులు ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే సౌమ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో దోహదం చేసిందని అభిప్రాయపడ్డారు.

## అర్జీల పరిష్కారంలో అలసత్వం సహించను

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను హెచ్చరిస్తూ, అర్జీల పరిష్కారంలో ఎటువంటి అలసత్వాన్ని సహించబోనని అన్నారు. కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియలు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజలు ఆశతో గ్రీవెన్స్ కార్యక్రమానికి వస్తారు. వారు సంతృప్తి చెందేలా సమస్యలను సమయానికి పరిష్కరించడం ప్రతి అధికారికి భాధ్యత. అనుమతి లేకుండా గ్రీవెన్స్‌కి గైర్హాజరైతే లేదా ఆలస్యంగా హాజరైతే చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.అలాగే, ఆర్జీలు పునరావృతం కాకుండా, నాణ్యతా ప్రమాణాల తో పరిష్కారం చూపాలని, కిందిస్థాయి అధికారుల సమాచారం ఆధారంగా సమస్య లను సమగ్రంగా పరిష్కరించా లని సూచించారు.ఆర్జీల పరిష్కారంపై రోజువారీ సమీక్ష చేస్తానని, సరైన కారణం లేకుండా జాప్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డిఆర్డిఏ పీడీ ఏ.ఎన్.వి. నాంచా రరావు, గ్రామవార్డు సచివాల యాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుండి మొత్తం 194 అర్జీలు స్వీకరించారు.

## జైహెూ! జైహెూ! హిందూ-ముస్లిం ఏక్ హెూ! ఛలో హైదరాబాద్! కరపత్రాల ఆవిష్కరణ

**8,9 తేదీలలో హైదరాబాద్ లో జరగనున్న జైహెూ 3 వ జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండని పిలుపు,మద్దతు తెలిపిన హిందూ, ముస్లిం సోదరులు.**

**-జై భారత్ AP కౌన్సిల్ మెంబెర్ - సతీష్**





**కుప్పం టౌన్, 03 నవంబర్ (రిపబ్లిక్ న్యూస్ )**
జాతి సమైక్యతను కోరుకునే, మతోన్మాద నిర్మూలన కొరకు ప్రయత్నించే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మహ్మద్ గౌస్ గారు కోరడం జరిగింది.చరిత్ర నిర్మాణంలో భాగం కండి..!! ప్రజల ఐక్యతని చాటి చెప్పండి..!! దేశం పిలుపుని అందుకోండి..!! మతోన్మాదులన్నీ దేశం తరిమేద్దాం..రండి..!! చలో హైదరాబాద్ నవంబర్ 8 ఉదయం 9 గంటలకు జైభారత్ కేంద్ర కార్యాలయం ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భవనం నుంచి సమైక్యత ప్రదర్శన మరియు జైహెూ 3 వ సమ్మేళనం..8-9 నవంబర్ 2025,ఎల్బీ నగర్ హైదరాబాద్ లో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అంటూ చిత్తూరు జిల్లా, రామకుప్పం మండలం సింగసముద్రం పంచాయతీ ల్లో యువకులను కలసి కరపత్రాలు ఆవిష్కరణ చేసి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భారత్ ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ మెంబెర్ సతీష్, జై భారత్ శివకుమార్, నారాయణప్ప,సురేష్ బాబు, హరి, మురళి, వేణు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్య రక్షణకుప్రభుత్వం కట్టుబడి ఉంది :బొండా ఉమ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే కార్యాలయం కట్టుబడి ఉందని, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను పంపిణీ చేస్తున్నా మని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావుతెలిపారు.సోమవారం ఉదయం విజయవాడ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో, పలు డివిజన్లకు చెందిన అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందిన లబ్ధిదారులకు మొత్తం ?9 లక్షల 27 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను బొండా ఉమ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ః "ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉండటం కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో సహాయం అందించ డం, ఆపదలో ఉన్న కుటుంబా లకు భరోసా కల్పించడం నిరంత రం కొనసాగుతోంది," అని తెలిపారు. బొండా ఉమ గత ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ అన్నారు ః"జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అనాలో చిత నిర్ణయాల వలన వైద్యం పేదలకు అందని ద్రాక్షలాగా మారింది. ప్రభుత్వ వైద్యాన్ని నిర్లక్ష్యం చేసి, ప్రైవేట్ కార్పొరేట్ వైద్యాన్ని అతి ఖరీదైన వైద్యంగా మార్చి సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేసింది," అని పేర్కొన్నారు.అలాగే ఆయన 2014%-%2019 మధ్య చంద్రబాబు నాయుడు పాలనలో ప్రభుత్వ ఆసుపత్రు ల్లో ఉచిత రక్తపరీక్షలు, మందుల పంపిణీ వంటి సేవలు పేదలకు అందుబాటులో ఉన్నాయని గుర్తుచేశారు. "ఆ కాలంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వేలాది మంది సెంట్రల్ నియో జకవర్గ ప్రజలకు కోట్లాది రూపాయల సీఎంఆర్ఎఫ్ సహాయం అందించాం," అని తెలిపారు. తాజాగా ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణపై మాట్లాడుతూ బొండా ఉమ చెప్పారు ః "గత ఏడాది కాలం లో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునాతన పరికరాలతో అభివృద్ధి చేసాం. డివిజన్ స్థాయిలో ఉన్న 14 ప్రాథమిక వైద్యశాలల్లో ఉన్నత నాణ్యత కలిగిన వైద్యులను, సిబ్బందిని నియమించి ఉచిత ల్యాబ్ పరీక్షలు, మందుల పంపిణీ వంటి సేవలను అందిస్తున్నాం," అని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని,"భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించ డమే మా లక్ష్యం. సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ, కార్పొరేషన్ వైద్యశాలలను అభివృద్ధి చేసి అందరికీ ఆరోగ్య భద్రత కల్పించేందుకు కృషి చేస్తాం," అని బొండా ఉమామ హేశ్వరరావు పేర్కొన్నారు.

## మాక్ అసెంబ్లీలో ఎంపికైన విద్యార్థిని సత్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 3: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని కాకాని నగర్‌లో ఉన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో సోమవారం ఒక కార్యక్రమం జరిగింది.చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి వల్లపు అరవింద్, నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న మాక్ అసెంబ్లీలో పాల్గొనడానికి ఎంపికైనందుకు ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య అరవింద్‌ను శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేశారు. "ఇది మీ ప్రతిభకు గుర్తింపు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనిఆశిస్తున్నాను" అని ఆమె అభినందించారు.అరవింద్‌కి ఈ విజయావకాశం కల్పించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థు ల్లో ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించడంలో దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## దివ్యాంగ విద్యార్థులకు లాప్‌టాప్‌ల అందజేత



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
విభిన్న ప్రతిభావంతుల,హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని స్థానిక కలెక్టరేట్‌లో శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో దివ్యాంగ విద్యార్థులకు లాప్‌టాప్‌లను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అందజేశారు.మొత్తం రూ.1,40,000/- విలువైన నాలుగు ల్యాప్‌టాప్‌లను పీహెచ్‌డీ, డిగ్రీ, బీటెక్ చదువు తున్న వినికిడి లోపం, కంటి చూపు సమస్య, శారీరక వైకల్యం గల విద్యార్థులకు అందజేశారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థు లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఆ దిశగా ఈ లాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డి.ఆర్.ఓ ఎం. లక్ష్మీనరసింహం, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగామ బస్టాండ్‌లో ఎండలో ప్రయాణికుల అవస్థలు

### టైం కి బస్సులు రాకపోవడంతో ప్రయాణికుల అవస్థలు పట్టించుకోని ఆర్టీసీ...




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ బస్టాండ్ వద్ద ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండే ఎండలో బస్సులు టైంకి రాకపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లోనే వేచి ఉండాల్సి వస్తోంది. తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్రంగా ఇబ్బందిపడు తున్నారు. బస్సులు సమయానికి రాకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు చెబుతున్నారు ః "ఎండలో ప్రయాణికులు ఇంత కష్టపడు తుంటే, ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు" అని.ప్రయాణికుల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతుల పక్షాన నిలిచిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

### -10.5 కోట్లు నష్టపరిహారం రైతుల చేతుల్లోకి





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలంలోని సాయి తిరుమల కోల్డ్‌స్టోరేజ్‌లో సుమారు ఏడు నెలల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలోమిరప, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు పూర్తిగా నష్టపోయాయి. ఈ ప్రమాదంలో మొత్తం 207 మంది రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవిం చిన ఈ అగ్నిప్రమాదంలో కోల్డ్ స్టోరేజ్ పూర్తిగా ధ్వంసమైంది. అయితే, రైతుల న్యాయం కోసం కృషి చేసిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నిరంతర ప్రయత్నాల ఫలితంగా, కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యం నుండి ?10.5 కోట్లు నష్టపరిహా రంగా రైతులకు చెల్లింపులు జరిపారు. ఇన్సూరెన్స్ రిన్యువల్ చేయకపోయినా, యాజమాన్యం స్వయంగా ప్రతి రైతుకూ పరిహారం అందించడం రాష్ట్రంలో ఇదే మొదటి ఘనత వహించిన ఘటనగా నిలిచింది.ఈ సందర్భంగా రైతులఎమ్మెల్యే రాజగోపాల్ కుహృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన ప్రజాప్రతినిధిగా చూపిన మానవతా దృక్పథాన్ని ప్రశంసించారు.

# జిజిహెచ్ ఆధ్వర్యంలో వన్ హెల్త్ అవేర్నెస్ ర్యాలీ

**సమగ్ర ఆరోగ్య దిశగా 'వన్ హెల్త్' అప్రోచ్ పై ర్యాలీ**

**మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్య అనుసంధానమే లక్ష్యం**

**మహమ్మారుల నివారణకు సమన్వయ ప్రయత్నాలే వన్ హెల్త్ మార్గం**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 3)**
ప్రజారోగ్యం, పశు వైద్యం, పర్యావరణ పరిరక్షణ రంగాలను సమన్వయం చేసేది "వన్ హెల్త్ అప్రోచ్" అని జిజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు తెలిపారు. ఇది మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్యాల పరస్పర అనుసంధానాన్ని గుర్తించి, సమగ్ర ఆరోగ్య ఫలితాల సాధనకు దోహదపడుతుందని ఆయన అన్నారు.
నేషనల్ మెడికల్ కౌన్సిల్, ఐసిఎంఆర్ సూచనల మేరకు నెలరోజుల పాటు వన్ హెల్త్ ఆరోగ్య విధానంపై కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సోమవారం జరిగిన ర్యాలీలో విద్యార్థులు యాంటీబయాటిక్స్ వాడకం తగ్గించాలి, పర్యావరణాన్ని కాపాడాలి, జంతువుల కాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి, మొక్కలు నాటాలి. వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ విధానం ద్వారా మహమ్మారులు, జూనోటిక్ వ్యాధులు, యాంటీమైక్రోబయల్ నిరోధకత వంటి ప్రపంచ ఆరోగ్య ముప్పులను అంచనా వేయడం, నివారించడం సాధ్యమవుతుందని వివరించారు.కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. సుధా కుమారి మాట్లాడుతూ, మానవ కార్యకలాపాలు పట్టణీకరణ, అడవి ప్రాంతాల ఆక్రమణ వంటి అంశాలు జంతువుల నుండి మానవులకు వ్యాధులు వ్యాపించే అవకాశాలను పెంచుతున్నాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. సిందియా శుభప్రద, సిఎస్ఆర్ఎమ్ఓ డా. పి. పద్మజ, డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, డా. రేణుక, వన్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డా. వైష్ణవి, డా. రవి నాయక్, డా. ప్రసన్న రాణి, డా. కిరణ్ కుమార్, లెక్చరర్



సురేష్ కుమార్, ఇంజనీర్ రాజశేఖర్, సీనియర్ రెసిడెంట్ డా. యాస్మిన్, పీజీ విద్యార్థులు డా. మౌనిక, నర్మద, అపర్ణ, కార్తీక్, నషరత్ జొహెరా, సబీహా, అలాగే యూజీ విద్యార్థులు పాల్గొన్నారు

# అవుకు మండపం వీధిలో ఒరిగిన కరెంటు పోల్



**అవుకు నవంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)**
అవుకు మండపం వీధిలో గత కొన్ని నెలలుగా విద్యుత్ కరెంటు పోల్ ఒరిగి ప్రమాదకరంగా ఉండడంతో స్థానికులు ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు స్పందన లభించలేదని తెలిపారు మెయిన్ రహదారి ఇరువైపున ఇల్లు ఉండడంతో గాలి వన్న వచ్చినపుడు ఒరిగిన స్తంభం ఎక్కడ పడిపోతుందో అని స్థానికులు చర్చించుకుంటున్నారు మైన్ రహదారి కావడంతో ఆ మార్గంలో రాకపోకలకు ఎపుడైనా అంతరాయం కలిగే అవకాశం ఉందని నివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# "ఎయిడ్స్ రహిత జిల్లా కోసం మనందరం కలసి కృషి చేద్దాం"





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబరు 3)**
కర్నూలు జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ చర్యలకు మరింత బలాన్ని చేకూర్చేందుకు నూతన మొబైల్ ఐసీటీసీ వాహనాన్ని ఈ రోజు కలెక్టర్ డా. ఏ. సిరి ప్రారంభించారు. జిల్లా వైద్య %ఆ% ఆరోగ్యశాఖ – ఎయిడ్స్ నియంత్రణ %ఆ% నివారణ విభాగం ఆధ్వర్యంలో, కర్నూలు కలెక్టరేట్ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ,
"హైరిస్క్ ప్రాంతాల్లోకి చేరుకొని ప్రజలకు పరీక్షలు అందించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి. ప్రతి ఒక్కరూ తమ ఎచ్.ఐ.వి స్థితిని తెలుసుకోవడం అవసరం. ఏదైనా సమస్య తేలితే వైద్యుల సూచనలతో జీవితకాల మందులు వాడుతూ, క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలి. సమష్టి కృషితో కర్నూలును ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం" అని అన్నారు.
ఇంచార్జ్ జిల్లా వైద్య %ఆ% ఆరోగ్య అధికారి డా. ఎల్. భాస్కర్ మాట్లాడుతూ,
"ఈ మొబైల్ వాహనం ద్వారా జిల్లాలో హేచ్.ఐ.వి, ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధులపై అవగాహన కల్పించడమే కాకుండా, కౌన్సిలింగ్, పరీక్షలు నిర్వహించి, బాధితులను ఏఆర్టీ (ART) కేంద్రాలకు అనుసంధానం చేయడం ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వేంకట నారాయణమ్మ, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. యస్. జఫరుల్లా, జిల్లా మలేరియా అధికారి ఏ.



నూకరాజు, ఏపీ సాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్, క్లస్టర్ పి.ఓ. రాజ్యలక్ష్మీ, గణాంక అధికారి దేవి శంకర్ గౌడ్, లెప్రసీ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబరు 3)** విభిన్న ప్రతిభావంతులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, విభిన్న ప్రతిభావంతులకు టచ్‌ఫోన్లు, వీల్‌చైర్లు మరియు ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందజేయబడ్డాయి.ఈ సందర్భంగా డా. సిరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంది," అని తెలిపారు.కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రయిస్ ఫాతిమా, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదం

**ప్రజారోగ్య రక్షణ - పర్యావరణ పరిరక్షణ సాధ్యం : జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 3)**
ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు.
సోమవారం స్థానిక ఏ క్యాంప్‌లోని ఉద్యానవన భవనంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఐదు రోజులపాటు జరిగే ఈ శిక్షణలో ట్రైనీ ఇంటర్నల్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తనకు సేంద్రియ వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని, పదవీ విరమణ అనంతరం తానే స్వయంగా వ్యవసాయం చేయాలనే సంకల్పం ఉన్నదని తెలిపారు. వైజాగ్‌లో జాయింట్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు అరకు, పాడేరు ప్రాంతాల్లో సహజ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించిన విషయాన్ని గుర్తు చేశారు.
సహజ వ్యవసాయం ద్వారా పండించిన పంటలు నాణ్యతతో పాటు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయని,



అలాగే ఆదాయం కూడా ఖచ్చితంగా వస్తుందని చెప్పారు.
"ప్రజలందరూ రైతులపై ఆధారపడతారు. రైతులు ప్రకృతిపై ఆధారపడతారు. భూమిని కాపాడుకోవడం రైతుల బాధ్యత" అని పేర్కొన్నారు.రసాయన ఎరువులు, పురుగుమందులు అధికంగా వాడడం వలన భూమి సారవంతం తగ్గిపోతుందనీ, సహజ వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యం కాపాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని వివరించారు.కలెక్టర్ డా. సిరి ఇంకా తెలిపారు "నేను కర్నూలుకు వచ్చిన తర్వాత ఉల్లి పంట సమస్యను గమనించాను. గత ఏడాది ఉల్లికి మంచి ధర రావడంతో ఈసారి రైతులు విస్తృతంగా సాగు చేశారు. కానీ 'రైజ్డ్ బెడ్స్' విధానంలో సాగు చేస్తే భారీ వర్షాల వల్ల పంట నష్టం తప్పించుకోవచ్చు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు ఇచ్చే సూచనలను రైతులు తప్పక పాటించాలి," అన్నారు.రైతులు ఒకే పంట రకంపై



ఆధారపడకుండా, రెండు లేదా మూడు రకాల పంటలు సాగు చేయాలని, అంతేకాక పాడి పశువులను పెంచి అదనపు ఆదాయం పొందాలని సూచించారు. పాడి పశువుల పెంపకానికి రాష్ట్ర ప్రభుత్వం రుణ సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.సమావేశంలో పాల్గొన్న వారుజిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఇంచార్జి ఉద్యాన శాఖ అధికారి మదన్ మోహన్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, ఏపీసీఎన్ఎఫ్ డిపిఎమ్ మాధురి తదితరులు.

# గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్యలు ఉండకూడదు

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**పారిశుద్ధ్యం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**రైతుల సమస్యలు ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబరు 3)**
గ్రామాల్లో ఎక్కడా త్రాగునీటి సమస్యలు రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ నుండి మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో త్రాగునీరు, శానిటేషన్, వ్యవసాయం, జీఎస్‌డబ్ల్యూఎస్ సర్వీసులు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యలపై పత్రికల్లో ప్రతికూల వార్తలు రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలని డిపివోకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి కార్యాలయం ( సి ఎం ఓ) రోజువారీగా అర్జీల పరిష్కారం పర్యవేక్షిస్తోందని తెలిపారు.అర్జీలు నిర్లక్ష్యం కాకుండా వెంటనే పరిష్కరించాలని, అధికారులు నేరుగా అర్జీదారులతో మాట్లాడి వాట్సాప్ ద్వారా ఎండార్స్‌మెంట్ పంపాలని సూచించారు. రెవెన్యూ శాఖ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.సిఎంఓ గ్రీవెన్స్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కర్నూలు ఆర్డీఓ (8), పత్తికొండ ఆర్డీఓ (7), ఆదోని సబ్ కలెక్టర్ (4) తదితర అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వ్యవసాయ, ఉద్యాన శాఖలకు సంబంధించి రైతులకు ఎక్కడా నష్టం కలగకూడదని, ఏ సమస్య వచ్చినా ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి ధరలు, చీడపీడల వివరాలు రోజువారీగా అందించాలని మార్కెటింగ్ ఏడీని ఆదేశించారు.రైతులు సహజ వ్యవసాయం, బహుళ పంటలు సాగు చేయడమే కాక పాడి పశువులను పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మొంథా తుఫాన్ నేపథ్యంలో డ్రెయిన్ల క్లీనింగ్, పారిశుధ్యం, సచివాలయ అర్జీల పరిష్కారంపై చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. కౌశలం సర్వే, హౌస్‌హోల్డ్ ఈకేవైసీ, వాహన ఆధార్ సీడింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ర్యాండమ్‌గా సచివాలయాలను తనిఖీ చేసి, ప్రభుత్వ పథకాల అమలు స్థితిని పరిశీలించాలని, అలాగే పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డి.ఆర్.ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్ట పరిహారం ముసాయిద జాబితా ప్రదర్శన

**బండి ఆత్మకూరు, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం, పార్నపల్లి గ్రామంలో మొంథా తుఫాను పంట నష్టపరిహారం ముసాయిద జాబితాను వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం ప్రదర్శించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు సామాజిక తనిఖీ చేశారు. మొంథా తుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా 10.975 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఇందులో 3495 మంది రైతులు నష్టపోయారు. ముసాయిద జాబితాను అన్ని రైతు సేవ కేంద్రాల వద్ద ప్రదర్శించడం జరుగుతుందని ఏవో తెలిపారు.పంట నష్టపోయిన రైతులు జాబితాలో తమ పేర్లు పంట వివరాలు విస్తీర్ణము చూసుకొని ఏవైనా తప్పులు ఉంటే రైతులు వెంటనే అర్జీ ద్వారా తెలుపుతూ సరి చేసుకోవాలని ఏఓ రైతులను కోరారు. రైతులకు ఆధార్ అనుసంధానంతో ఉన్న బ్యాంకు ఖాతాలోకి ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా నష్టపరిహారం జమవుతుందని ఆయన వివరించారు. దీంతో రైతులు సంబంధిత బ్యాంకు శాఖలో ఆధార్ బ్యాంక్ ఖాతాకు ఎన్పీసీఐ లింకేజ్ కచ్చితంగా చేసుకోవాలని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగిస్తున్న సిబ్బంది పుష్పలత పలువురు రైతులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వారికి 23న భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

## మల్లెల రాజశేఖర్ గౌడ్, -తి.తి.దే.ధర్మకర్తల మండలి సభ్యులు

### కర్నూలు జిల్లావారికి నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటన

**నంద్యాల బ్యూరో, నవంబర్ 3,(రిపబ్లిక్ న్యూస్):** గీతా జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న భగవద్గీత కంఠస్థ పఠణ పోటీలలో భాగంగా ఈ సంవత్సరము నంద్యాల జిల్లాకు గాను ఈనెల 23వ తేదీన డోన్ పట్టణంలోని శ్రీసుధా విద్యాసంస్థల నందు పోటీలు నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను వారు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి కర్నూలు నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానములు కళ్యాణ మండపం నందు ఆవిష్కరించారు. విద్యార్థులకు బాల్యం నుండే భగవద్గీత నేర్పడం వల్ల విద్యార్థులలో నైతిక విలువలు పెరగడంతోపాటు, మనోధైర్యం కూడా పెరుగుతుందని అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు "ప్రతి ఇంటా భగవద్గీత - ప్రతి నోటా భగవద్గీత" అని సంకల్పించుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం పోటీల విధివిధానాలు మూడు విభాగాలుగా నిర్వహించనున్నారని, 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగము మొత్తం 27 శ్లోకాలు,10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు 16వ అధ్యాయము దైవాసుర సంపద్విభాగయోగము మొత్తము 24 శ్లోకాలు,18 సంవత్సరాల నుండి 45




సంవత్సరాల లోపు వారికి "నిత్యజీవితంలో భగవద్గీత - భావ విశ్లేషణ" అనే అంశంపై ఈ పోటీలు నంద్యాల జిల్లాకు, కర్నూలు జిల్లాకు విడివిడిగా పోటీలు నిర్వహించబడునని, త్వరలో కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న పోటీల తేదీని ప్రకటించనున్నామని తెలిపారు. ప్రతి విభాగం నుండి విజేతలను గుర్తించి వారికి ప్రథమ బహుమతి రూ1116-00, ద్వితీయ బహుమతి రూ816-00, తృతీయ బహుమతి రూ516-00 అందించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, కళ్యాణ మండపం మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, ప్రసాద్, విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, లలితకళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య, మద్దికుంట రాంభూపాల్ రెడ్డి, ఆవోపా నాగేశ్వరరావు, గోదాగోకులం బృందం, తరిగొండ వెంగమాంబ సేవాసమితి పి. నీలిమ, యోగామాష్టర్ బి. జయలక్ష్మి, శ్రీరామపట్టాభిషేక మహోత్సవ సమితి ప్రతినిధులతో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓంకార క్షేత్రంలో భక్తుల సందడి

## మహిళల సామూహిక కుంకుమార్చన -కార్తీక దీపాలు వెలిగించి మొక్కలు చెల్లించుకున్న భక్తులు

**బండి ఆత్మకూరు, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని ఓంకార క్షేత్రంలో భక్తులు సందడి చేశారు. పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో భక్తులు స్వామి, అమ్మవారిని దర్శిస్తే సకల పాపాలు తొలగిపోతాయని విశ్వాసంతో అధిక సంఖ్యలో శైవ క్షేత్రాలను దర్శిస్తారు. ఇందులో భాగంగా కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ఓంకార క్షేత్రానికి భక్తులు భారీగా తరలివచ్చారు. అక్కడ పంచముగ్గల కోనేటిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. ఈ క్రమంలో ఆలయ చైర్మన్ అల్లే చేన్నారెడ్డి ఆదేశాల మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగప్రసాద్ మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమానికి ఏర్పాటు



చేశారు. ఈ క్రమంలో ఆలయ అర్చకులు మృగపాని, చక్రపాణీలు ఆలయంలో ప్రత్యేక సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భక్తులు పాల్గొని అమ్మవారిని ప్రత్యేకంగా పూజలు చేశారు. అలాగే మహిళలు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం భక్తులు



శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి చేరుకొని అక్కడ అన్నపూర్ణాదేవిని దర్శించి పూజలు చేశారు. ఆశ్రమానికి వచ్చిన భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై జగన్మోహన్ నేతృత్వంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పూడిచెర్ల గ్రామంలో సిలికా శాండ్ పరిశ్రమ వల్ల దెబ్బ తింటున్న పంట పొలాలు



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం రైతు సంఘం అధ్వర్యంలో ఓర్వకల్ మండలం పూడిచర్ల గ్రామ సమీపంలో సిలికా సాండ్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న రైతుల పొలాలను ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న రైతులు కృష్ణ సంజన వెంకటేశులు రామానాయుడు పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ సిలికా సాండ్ పరిశ్రమ వల్ల ఆ ఎరియాలోఉన్న పంటలు దెబ్బతిన్నాయని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పరిశ్రమ నుండి వెదజల్లే దుమ్ము మొత్తం పంట పొలాల పై పడి పంట మొత్తం నాశనమైపోతుందని దిగుబడి బాగా తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, అదేవిధంగా ఈ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు లేవని అనుమతులు లేకపోయినప్పటికీ పరిశ్రమలు నడపడం చట్ట వ్యతిరేకమని అట్లాగే పరిశ్రమకు అవసరమైన ముడి సరుకు కోసం బోర్ బ్లాస్టింగ్ చేస్తూ ప్రజలను అక్కడి రైతులను రైతు కూలీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ సత్వోరమే చర్యలు తీసుకోవాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు కలెక్టర్ జోక్యం చేసుకొని రైతులకు నష్టం చేసే దుమ్ము ధూళి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అనుమతులు తీసుకోకుండా పరిశ్రమ నడుపుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు కలెక్టర్ డాక్టర్ సిరి స్పందిస్తూ సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేసి నివేదిక పంపాలని ఆమె ఆదేశించి నట్లు వాళ్లు తెలిపారు.

# పట్టణంలోని మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ పార్టీ నిరసన

## మున్సిపాల్ కమిషనర్ కు వినతి పత్రం

**గుత్తి నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గుత్తి మున్సిపాలిటీ కార్యాలయం ముందు 25 వార్డులకు సంబంధించినటువంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా నీటి సమస్య గత తొమ్మిది సంవత్సరాలుగా ఉన్నటువంటి సమస్య గత టిడిపి హయాంలో 170 కోట్లు నీటికి కేటాయించడం జరిగింది సగంలోనే ఇది ఆగిపోవడం జరిగింది మరి ఇప్పుడు 25 కోట్లు విడుదలై ఆరు నెలలు కావస్తున్న దీనిపైనటువంటి కార్యాచరణ లేదు కమిషనర్ అడిగితే ఎస్టిమేషన్ అయిపోయింది ఇది కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా మురికి కాలువలు లైట్లు వాటిలలో రోడ్లు కుక్కల బెడద కోతులు పెడతా ట్రాఫిక్ లో ఆవుల బెడద ఎక్కువగా



ఉన్నవి మరి గత తొమ్మిది సంవత్సరాలుగా రోడ్ల నిర్మాణాలు గానీ కొత్త కాలువలు గాని సైడ్ వాళ్లు గాని ఎక్కడ నిర్మించని పాపన పోలేదు గుత్తి కోట పై నుండి వచ్చే నీరు చర్చి కురవగిరి ఎస్సీ కాలనీ మీదుగా అది కాలువ కాదు పెద్ద వంక దీనికి సైడ్ వాల్ గాని నడిచే దానికి దావగానే లేవు ఇది గత 100 సంవత్సరాల నుండి ఉండే సమస్య ఈ సమస్యలు కూడా తీర్చాలని కమిషనర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో మండల కార్యదర్శి రాందాసు పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ సహాయ కార్యదర్శిలు నరసింహయ్య వెంకట్ రాముడు మధుసూదన్ రావు నజీర్ ఆటో వర్కర్స్ నాయకులు సూరి రజాక్ మహమ్మద్ వలి మహిళా సంఘం నాయకురాలు మహమ్మదా నూర్జాన్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ భాష డానియల్ రా రామకృష్ణ షఫీ గోపాల్ బుక్ స్టాల్ మళ్లీ పాల్గొనడం జరిగింది

# వైసిపిపాణ్యం మాజీ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆరె, శ్యామల





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్)** సోమవారంనాడు,వైయస్.ఆర్.కాంగ్రెస్.పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ ముఖ్య నేతలు వైయస్సార్సీపీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఆరె.శ్యామల ,రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకట రెడ్డి , సి.వి రెడ్డి ,వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి కర్నూలు నగరంలో చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు దుర్ఘటనలో కూటమి ప్రభుత్వం అక్రమంగా 27మంది పై వైఎస్ఆర్సిపి నాయకులు మరియు సోషల్ మీడియా వాళ్ళ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ విషయంపై వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి స్వగృహం లో కలిసి ఈ అక్రమ కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని తదుపరి కోర్టు ను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని అక్రమ కేసులకు భయపడేది లేదని పార్టీ నాయకులు చర్చించడం జరిగింది


# నన్నూరు గ్రామంలో స్థానిక సమస్యలను పరిష్కరించండి

## బంగ్లా ఏరియాలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలి

## గ్రామంలో ఇనప మరియు శిథిలమైన కరెంటు స్తంభాలను మార్చి కొత్త స్తంభాలు వేయాలి

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్ ,

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం నాడు సిపిఎం పార్టీ నన్నూరు శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షతన గ్రామ సచివాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టి సచివాలయ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల కమిటీ సభ్యులు టి మల్లేష్ పార్టీ సభ్యులు బుజ్జన్న బషీర్ స్వాములు పాల్గొన్నారు, ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ నన్నూరు గ్రామంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో సచివాలయం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నన్నూరు గ్రామంలో నాలుగు



రేషన్ షాపులు ఉన్నాయని అవన్నీ కూడా పాత గ్రామంలోనే ఉన్నాయని దీనివల్ల బంగ్లా ఏరియాలో ఐదు వేల జనాభా ఉన్నారని వారందరూ రేషన్ తీసుకోవాలంటే ఒకటి ఒకటిన్నర కిలోమీటర్ నడుచుకుంటూ వచ్చి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల ప్రజలు నానాక అవస్థలు పడుతున్నారని అన్నారు గ్రామంలో కరెంటు స్తంభాలు దెబ్బతిని శిథిలై ఉన్నాయని మరియు ఇనప స్తంభాలు కూడా ఉన్నాయని వీటివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని మార్చి కొత్త కరెంటు స్తంభాలను నిర్మించాలని అనేకసార్లు విన్నవించినా ఏమాత్రం స్పందించడం లేదని అన్నారు ఎస్సీ బీసీ మైనార్టీ స్మశాన వాటికలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని వాటిని క్లీన్ చేసి కబ్జాలకు గురికాకుండా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అన్నారు బంగ్లా ఏరియాలో మీది వేముల బిల్డింగులలో మంచినీటి సమస్య ఉందని అదేవిధంగా కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు తక్షణమే మూడు సెంట్లు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో గ్రామ సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రవి హరి ఆంజనేయులు జయ కుమార్ దేవరాజ్ శ్రీనివాసులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి కార్యకర్త మనవడి నామకరణముకు ముఖ్య అతిథిగా గౌరు వెంకటరెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం నాడు,ఓర్వకల్లు మండలం కొమరోలు గ్రామ లో టీడీపీ కార్యకర్త భాస్కర్ రెడ్డి మనువడి నామకరణం కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డిఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించండి

**పారిశుధ్య చర్యలు, త్రాగునీటి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించండి**

**కౌలు రైతులకు నష్టపరిహారం అందేలా నివేదికలు సిద్ధం చేయండి**

**పిజిఆర్ఎస్‌కు 266 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**








**నంద్యాల బ్యూరో, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో, నిర్ణీత కాల వ్యవధిలో, ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, నాణ్యతతో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ కారణంగా పంటలు, మట్టి మిద్దెలు, మౌలిక వసతులకు జరిగిన నష్టాలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ ప్రభావం కారణంగా పలు మండలాలలో పంటలకు గణనీయమైన నష్టం సంభవించిందని, ఇప్పటివరకు అందిన నష్ట నివేదికలను పరిశీలించి, ఇంకా పెండింగులో ఉన్న గ్రామాల పంట నివేదికలను వెంటనే సిద్ధం చేసి జిల్లా కార్యాలయానికి సమర్పించాలని వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పంట పొలాలను గుత్తకు తీసుకుని పంటలు పండించే కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందే విధంగా నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామని కలెక్టర్ పేర్కొన్నారు. పంట నష్టం అంచనాలు పూర్తయిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్న మట్టి మిద్దెలలో నివాసముంటున్న కుటుంబాల వివరాలు ı ప్రతి సచివాలయం వారీగా బాధితుల ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా నంబర్, మరియు సంబంధిత వివరాలను నిర్ణీత ప్రోఫార్మాలో పొందుపరచి సమర్పించాలని సంబంధిత ఆర్డీవోలు, తహసీల్దారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇంకా కెనాల్స్, వాగులు, వంకలు, చెరువులు వంటి నీటి వనరుల వద్ద గండ్లు పడి తాత్కాలికంగా కట్టడి చేసిన ప్రాంతాలను పరిశీలించి, శాశ్వత మరమ్మతులు చేపట్టే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య లోపాలు స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో, సంబంధిత సచివాలయ సిబ్బంది, సానిటేషన్ వర్కర్లు, ఈఓఆర్డీలు, పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీరు కలుషితమవుతున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆర్డబ్ల్యూఎస్ మరియు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, శుద్ధ జల సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు:**

డోన్ పట్టణానికి చెందిన కె. కవీశ్వరుడు, జగదుర్తి గ్రామానికి చెందిన సర్వే నెం. 89/2లో ఉన్న 2.59 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసానని... సదరు భూమి 'చుక్కల భూమి'గా నమోదు కావడంతో, దానిని చుక్కల భూముల జాబితా నుండి తొలగించవలసిందిగా జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు సమర్పించారు. నంద్యాల మండలం,అయ్యలూరు గ్రామానికి చెందిన ఎస్.ఎం. హబీబుల్లా, ఇటీవల మొంథా తుఫాను కారణంగా అధిక వర్షాలు కురవడంతో గ్రామంలోని పాఠశాల పరిసరాల్లో నీరు నిలిచి, విద్యార్థులు పాఠశాలకు రావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు సమర్పించారు. డోన్ మండలం, దొరపల్లె గ్రామానికి చెందిన మెడసరి గోపాల్, వాహన మిత్ర పథకం కింద తనకు సంబంధించిన నగదు జమ కాలేదని, అలాగే తన ఇద్దరు పిల్లలకు కూడా "తల్లికి వందనం" పథకం కింద నగదు అందలేదని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 266 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి హోమ్ స్టే విధానం

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం మరియు పర్యాటకులకు బడ్జెట్–ఫ్రెండ్లీ వసతి సదుపాయాలు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకొని "హోమ్ స్టే" మరియు "బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్" విధానాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులు హోటళ్లలో కాకుండా స్థానిక ప్రజలతో కలిసి సొంత ఇంటి వాతావరణంలో వసతి పొందే అనుభూతిని పొందేలా చేయడం, అలాగే తక్కువ ఖర్చుతో పరిశుభ్రమైన, నాణ్యమైన వసతి సదుపాయాలు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఈ విధానం ద్వారా స్థానిక ప్రజలకు, ముఖ్యంగా గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాష్ట్రంలోని హెరిటేజ్, గ్రామీణ, గిరిజన, దేవాలయ మరియు నేచర్ టూరిజం రంగాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. హోమ్ స్టే లేదా బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ వసతి ఏర్పాటు చేయదలచిన యజమానుల కోసం పర్యాటక శాఖ మార్గదర్శకాలు విడుదల చేసినట్లు కలెక్టర్ చెప్పారు. యజమానులు తమ ఇంటిలో కనీసం ఒక గది నుండి గరిష్టంగా ఆరు గదుల వరకు పర్యాటకులకు అద్దెకు ఇవ్వవచ్చని, అయితే యజమాని తప్పనిసరిగా ఆ ప్రాంగణంలోనే నివసిస్తూ ఉండాలని చెప్పారు. పర్యాటకులకు ఎయిర్ కండీషనింగ్, టీవీ, ఇంటర్నెట్, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షిత తాగునీరు వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా అందించాలన్నారు. హోమ్ స్టే యజమానులు పర్యాటక శాఖలో లేదా %అఱఎన్త్రణ్.శీబతీఅంఎ.స్త్రశీజ.ఱఅ% పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని, రిజిస్టర్ అయిన వారికి పర్యాటక శాఖ తరఫున రాయితీలు మరియు ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు. రిజిస్టర్ అయిన యజమానులకు విద్యుత్, వాటర్ ట్యాక్స్, ఇంటి పన్నులు మొదలైన వాటిపై సాధారణ వినియోగదారుల తరహాలో రాయితీలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల యజమానులు ఏ.పి. పర్యాటక శాఖ అధికారిక వెబ్‌సైట్లు **http://nidhi.tourism.gov.in, http://aptourism.gov.in/trades/login/#firmregistration** ను సందర్శించి లేదా జిల్లా పర్యాటక కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ఫారమ్ పొందవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారు గుర్తింపు మరియు చిరునామా రుజువులు, ఆస్తి యాజమాన్య పత్రాలు, స్థానిక అథారిటీ నుంచి ఎన్.ఓ.సి., ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం నంద్యాల జిల్లా పర్యాటక కార్యాలయాన్ని సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఇవీచార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించండి

**-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలో ఇవీ చార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇవీార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశవ్యాప్తంగా ఇవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టిన నేపథ్యంలో, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఈ ప్రాజెక్టు అమలు కానుందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద 100 శాతం సబ్సిడీతో చార్జింగ్ స్టేషన్లు నెలకొల్పే అవకాశం ఉందని పేర్కొన్నారు. నంద్యాల పట్టణ పరిధిలో, జాతీయ రహదారుల వెంట, పబ్లిక్ ఉపయోగానికి అనువైన ప్రదేశాలలో 24 గంటల పాటు నిరంతరాయంగా పనిచేయగల స్టేషన్ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలన్నారు. నెట్‌క్యాప్ సంస్థ ఈ ప్రాజెక్టును నిర్వహించబోతోందని, అవసరమైన వెరిఫికేషన్, అనుమతుల ప్రక్రియ పూర్తైన తర్వాత ఒక్కో చార్జింగ్ స్టేషన్‌ను సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో 30%ఇ%40 మరియు 50%ఇ%60 పరిమాణాల స్థలాలను ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో గుర్తించి, వారం రోజుల్లో నివేదిక సమర్పించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈవి చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని, కాలుష్యం తగ్గుతుందని, ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నెట్ క్యాప్ డెవలప్మెంట్ అధికారి డి. వీరేంద్ర బాబు ఇవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాలను వివరించారు.

## పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటికి 100% అమలు చేస్తే

# గ్రామ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్):** పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా రూఫ్‌టాప్ ఉన్న ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయడం ద్వారా కుటుంబాలకు సుమారు 25 సంవత్సరాలపాటు ఉచిత విద్యుత్ లభించే అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జరిగిన ప్రజా పరిష్కార వేదిక అనంతరం, కలెక్టర్ పిఎం సూర్య ఘర్ పథకం అమలు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్, డిప్యూటీ కలెక్టర్లు, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ పథకం కింద రూఫ్‌టాప్ ఉన్న ప్రతి కుటుంబం ఇంటిపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా, అతి తక్కువ విద్యుత్ బిల్లులు రావడమే కాకుండా ఉత్పత్తి అయిన అదనపు విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆదాయాన్ని కూడా పొందవచ్చని వివరించారు. జిల్లాలో ఈ పథకం అమలుకు భాగంగా ఐదు మండలాల్లో ఐదు గ్రామాలను మోడల్‌గా ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సిరివెళ్ల మండలంలోని గోవిందపల్లె, వెలుగోడు మండలంలోని వేల్పనూరు, బనగానపల్లె మండలంలోని నందవరం, నందికొట్కూరు మండలంలోని వడ్డెమాను, డోన్ మండలంలోని చిన్న మల్కాపురం... ఈ గ్రామాల్లోని ప్రతి ఇంటికీ రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసే పనులను ఆరు నెలల కాలవ్యవధిలో 100% పూర్తి చేస్తే, సదరు గ్రామానికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల అభివృద్ధి నిధులు మంజూరు చేస్తుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం కోసం సంబంధిత మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు నియోజకవర్గ స్పెషల్ అధికారులు ప్రతి గ్రామాన్ని మోడల్‌గా మార్చే దిశగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు గృహ లబ్ధిదారులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందే సౌకర్యం కూడా అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు. అధికారులు ప్రజలకు పథకం ప్రయోజనాలను వివరించి, ప్రతి ఇంటిని ఈ కార్యక్రమంలో భాగం చేసేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు.

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 102 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం**

**అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు**



**నంద్యాల క్రైం, నవంబర్ 3, రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 102 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

## జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానం

**నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో నగదు బహుమతుల ప్రదానం.**




**నంద్యాల బ్యూరో, నవంబర్ 3,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా చెస్ సంఘం, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఈపూరి శేషయ్య శెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి ఓపెన్ చదరంగం పోటీలలో విజేతలకు నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో పతకాలు, ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేయడం జరిగింది. నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం లో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ అతిథులుగా పాల్గొని మొదటి పది స్థానాలు సాధించిన వారికి ట్రోఫీలు, నగదు బహుమతులు, వివిధ వయసు కేటగిరీలలో విజేతలకు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ గెలిచినవారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టుకోవడానికి, విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలు సాధించడానికి కోచ్ ల పర్యవేక్షణలో నిత్య సాధన ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఆ విధమైన అంకితభావం, క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరం అన్నారు.

ఈ కార్యక్రమంలో చెస్ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు మేడం చంద్రశేఖర్, టోర్నమెంట్ పర్యవేక్షకులు వెంకటరావు, గెలివి శ్రీకాంత్, సత్య సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మణికంఠ, నేషనల్ ఆర్బిటర్ సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు మాలిక్ భాషా, జస్ట్ కోచ్ శ్రీనివాసులు బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొన్నారు.

**నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:** ఇమామ్ హుసేని ప్రథమ స్థానం, యుగంధర్ ద్వితీయ స్థానం, రిషితా బాయ్ తృతీయ స్థానం సాధించగా, తదుపరి ఆరు స్థానాలు మన్విత్ నాయక్, జానకి రామ రాజు, మోక్షిత్ కుమార్, సాయి కార్తికేయ, శాలెం మణికుమార్, లక్ష్మీ సందీప్, హార్జిత్ వర్మ సాధించి ట్రోఫీలు నగదు బహుమతులు అందుకున్నారు.

## యాగంటి లో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు





**బనగానపల్లె నవంబర్ 03( రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని యాగంటి క్షేత్రంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇంద్ర రెడ్డి ఉమామహేశ్వర లను దర్శించుకున్నారుకార్తిక రెండవ సోమవారం పునస్కరించుకొని యాగంటికి విచ్చేసిన మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్తీకదీపం ధ్వజస్తంభం దగ్గర భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు ఆలయంలోని గణపతి విగ్రహానికి పూజలు నిర్వహించి అనంతరం గర్భగుడిలో కొలువై ఉన్న ఉమామహేశ్వర స్వామిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించినట్లు మంత్రి వెల్లడించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# అవినీతిని ఉపేక్షించేది లేదు

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3( రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ

ఎవరైనా అధికారులు,లేదా వాళ్ల సిబ్బంది అవినీతి మరకలను అంటించుకుంటే సహించేది లేదని, అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల వద్ద నుంచి డబ్బులను తీసుకోవడం చాలా ప్రమాదం అన్నారు. అవినీతి అనేది అతిపెద్ద నేరమన్నారు. అవినీతి అనేది ఒక సర్కిల్ లాగా రోజువారీగా తిరుగుతుందని దానిని అంతమొందించకపోతే అది అందరిని ప్రభావితం చేస్తుందన్నారు.జిల్లాలోనీ అన్ని శాఖలపై తాను ప్రత్యేక దృష్టి సారించానని, ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన, ఏలాంటి ఆరోపణలు ఎదుర్కొన్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. వ్యక్తులు చేసే అనైతిక పనుల వల్ల వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుందని, ప్రజలకు భరోసాగా నిలువవలసిన బాధ్యత అందరి అధికారులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగారావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3( రిపబ్లిక్ న్యూస్)** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే, క్షేత్రస్థాయి లో పరిశీలించి, వెంటనే పరిష్కరించలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 77 దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. అందులో భూభారతి 36, ఇందిరమ్మ ఇండ్లు 7, పెన్షన్లు 7, ఇతర 27 దరఖాస్తులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ రాహుల రాజ్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు బాధ్యత తీసుకుని ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో పెట్టకుండా ప్రతీ దరఖాస్తుకు సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. వేర్వేరు ప్రాంతాల్లో ప్రజల సమస్యలు, భూ, పింఛన్లు, విద్య, వైద్యం వంటివి సమగ్రమైన పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించలేనప్పుడు కారణాలు, నియమాలు వివరాలతో అర్జీదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న పొన్న గ్రామ పంచాయతీ భవనం పనులను పరిశీలించిన సిరికొండ ఎంపీడీఓ మహమ్మద్ రయూస్ ఉల్ల.





**పొన్న 03 నవంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండలం పొన్న గ్రామములో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతి భవనం పని తీరును సిరికొండ మండలం ఎంపీడీవో మహమ్మద్ రయూస్ ఉల్ల అడిగి తెలుసుకున్నారు. త్వరగా గ్రామపంచాయతీ భవనము పనులు ప్రారంభించాలని అలాగే పాఠశాలలో న్యూట్రిసియన్ గార్డెన్ ను పరిశీలించారు. గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్తులతో సమావేశమయ్యారు రు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సంతోష్,పంచాయతీ కార్యదర్శి షేక్. అజ్మత్, కరోబారి ఏరేకార్. ఆడెల్లు పారిశుద్ధ్య కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లైన్స్ క్లబ్ ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ తోనే సంపూర్ణ ఆరోగ్యం



**రాయికల్ పట్టణం, నవంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)** బీపీ షుగర్ వచ్చినప్పుడే మన ఆరోగ్యంగా లెమని రాయికల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్ అన్నారు ముందస్తు వ్యాధి నిర్ధారణతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో వాకర్స్,ఆర్ఎస్ఎస్ సభ్యులకు ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు.శిబిరంలో 106 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 12 మంది ని గుర్తించి షుగర్ వ్యాధి వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారునవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డయాబెటిక్ కోఆర్డినేటర్ డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, బొమ్మ కంటి నవీన్, గంట్యాల ప్రవీణ్,ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్,ప్రణయ్, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి, ఆర్ఎస్ఎస్ సభ్యులు గాజంగి అశోక్, సింగని రాందాస్, సతీష్, వాకర్స్ సభ్యులు బందెల శ్రీనివాస్,పుర్రె శ్రీనివాస్,చెంగలి గంగాధర్, తాటిపాముల మల్లికార్జున్, ప్రసాద్,దేవ రాజాం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదం ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ -మృతుల కుటుంబాలను క్షతగాత్రులను పరామర్శించిన రమేష్





**వికారాబాద్ జిల్లా, నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇవాళ చేవెళ్లలో జరిగిన రోడ్డు భయానక బస్సు ప్రమాదం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్
అన్నారు. ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబాలకు నష్ట పర్యాయం చెల్లించి, రోడ్డు పనులను చేపట్టాలని హెచ్చరించారు రమేష్ కుమార్. సోమవారం

ఉదయం తాండూరు నుండి బయలుదేరిన బస్సు చేవెళ్ల సమీపంలో కంకర లోడు లారీ ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందిన వెంటనే రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్, బిజెపి నాయకులు

కృష్ణ ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్, సందీప్ కుమార్లతో కలసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.
ప్రమాదం జరిగిన ప్రదేశం అంతా మృతదేహాలతో, బంధువుల రోదనలతో హృదయ విదారకంగా మారిన దృశ్యాలను చూసిన రమేష్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ
ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే. ఈ రోడ్డు చాలా ప్రమాదకరంగా ఉందని, వంకరలతో నిండిపోయిందని మేము ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. రోడ్డు విస్తరణ, పునరుద్ధరణ చేయమని విజ్ఞప్తి చేశాం. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన వరుస ప్రమాదాలు జరుగుతున్నాయనీ మండిపడ్డారు. "మొన్న ఆలూరు గేటు వద్ద జరిగిన ప్రమాదం మరువకముందే ఇవాళ మళ్లీ ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారక విషయం అని అన్నారు.

తాండూరు%-%హైదరాబాద్ రహదారి 100 కిలోమీటర్లలో 120 మలుపులు ఉండటం ప్రమాదాలకు ప్రధాన కారణం. ప్రతి నెలా పది మందికి పైగా ఈ రోడ్డుపై ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఈ రోడ్డు విస్తరణ పనులు తక్షణం ప్రారంభించాలి," అని డిమాండ్ చేశారు.
ఈ ప్రమాదంలో తాండూరు నియోజకవర్గానికి చెందిన తొమ్మిది మంది మృతి చెందారు. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, గాయపడిన వారిని వికార్ష్‌బాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రమేష్ కుమార్ అక్కడికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, గాయపడిన వారిని ఆసుపత్రిలో చూశారు. వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అన్ని విధాలుగా అందించాలని డిమాండ్ చేశారు.
ఈ రాష్ట్రప్రభుత్వం ముగ్గురు తో కూడిన దర్యాప్తు కమిటీ ని వేయడం జరిగింది.అదే సమయంలో అక్కడ కు వికారాబాద్ ఆసుపత్రి కి వచ్చి న కమిటీ సభ్యులు తో మాట్లాడు తూ ఇక్కడ సరైన సదుపాయాలు లేవని కాళ్ళు, చేతులు విరిగిన వారికీ ఆపరేషన్ చేయడం లో మరియు వైద్యం అందించడం లో కూడా జాప్యం జరుగుతుంది ఎందుకని ప్రశ్నించడం జరిగింది. దీంతో వెంటనే వారికి పూర్తిస్థాయిలో చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నిద్ధం అయ్యారు. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని లేదంటే బిజెపి తరఫున యుద్ధం తప్పదని హెచ్చరించారు

# కుటుంబ కలహాల నేపథ్యంలో దాడి

## - ఇద్దరు నిందితులకు 6 నెలల జైలు శిక్ష,

## రూ.1000 జరిమాన

**మల్లాపూర్ నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య మరియు అత్తమామలపై దాడి చేసిన కేసులో నిందితులకు 6 నెలల జైలు శిక్ష మరియు ఒక్కరికీ రూ.1000 జరిమానా విధిస్తూ మెట్‌పల్లి ఫస్ట్ క్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ శ్రీ అరుణ్ కుమార్ గారు ఈ రోజు తీర్పునిచ్చారు.అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కథనం ప్రకారం .. మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన దురిశెట్టి శ్రీనివాస్ కుమార్తె మమత వివాహం ధర్మపురి మండలం రాజారాం గ్రామానికి చెందిన అశోక్ తో జరిగింది. మమత ఆరోగ్యం బాగాలేక కొంతకాలంగా తల్లిదండ్రుల వద్ద మల్లాపూర్ గ్రామంలో ఉంటోంది.2021 జూలై 15న ఉదయం 11 గంటలకు, అశోక్ తన తమ్ముడు పూర్ణచందర్ తో కలిసి మల్లాపూర్‌కు వచ్చి భార్యను వెంట తీసుకెళ్లాలని కోరగా, ఆరోగ్యం సరిగా లేనందున కొన్ని రోజుల తర్వాత పంపిస్తానని అత్తమామలు చెప్పడంతో కోపోద్రిక్తుడైన అశోక్ తన భార్య, అత్తమామలను దూషిస్తూ దాడి చేశాడు.ఈ ఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి, కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో సమర్పించిన సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితులు అశోక్ మరియు పూర్ణచందర్ లకు 6 నెలల జైలు శిక్షతో పాటు ఒక్కరికి రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం




**మల్లాపూర్ నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**
కొత్త ధాంరాజుపల్లి గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావులు కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, పాక్స్ సీఈవో భూమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దంరాధ, సుధాకర్ రెడ్డి ,పాక్స్ డైరెక్టర్ నారాయణ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం నర్సారెడ్డి, నిగరవి, ఎలెటి లింగారెడ్డి, ఉత్కం హన్మంతు, రోండ్లరాజ రెడ్డి, పతకాల కిరణ్,సురేష్, ఎల్లా రెడ్డి, నత్తి రాం తదితరులు పాల్గొన్నారు.

# మీర్జాగూడ బస్సు ప్రమాదంనకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత

## మరణించిన కుటుంబాలకు 25 లక్షలు. గాయపడిన వారికి 10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప



**యాలాల నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్).** చేవెళ్ల మండలం మీర్జాగూడలో సోమవారం జరిగిన బస్సు ప్రమాదం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన భయంకరమైన బస్సు ప్రమాదంలో అమూల్యమైన ప్రాణనష్టం సంభవించినందుకు అందులో చాలామంది తాండూర్ కు చెందిన మహిళలు, పురుషులు, విద్యార్థినిలు, విద్యార్థులు ఉండడంతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్పతీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఈ విషాద ఘటనలో మరణించిన వారికి ఆయన ఆత్మీయ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రేషియాఅందించాలని, గాయపడిన వారికి 10 లక్షలు అందించి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు ఆ దేవుడు మనోధైర్యాన్ని కలిగించాలని, గాయపడిన వారికి ప్రభుత్వం ద్వారా వైద్య పరంగా అన్ని విధాల సహాయం అందించాలని కోరుతూ , భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలి అని అటు కేంద్రాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# వెంకటాపూర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో కుంకుమార్చన పూజలు



**కోరుట్ల టౌన్, నవంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కటుకం రాజేశం, ధర్మకర్తలు బర్కం గంగ లక్ష్మీ- నర్సయ్య, గంద్ర వెంకట గోపాల్ రావు, ద్యాగ రాజ రెడ్డి, పోతుగంటి రాజేశం గౌడ్, పిట్టల రమేష్, నూతిపెల్లి మధు, పూజారి వెంకటరమణ, ఇఓ విక్రమ్, పెడివెల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మార్కెట్ యార్డులో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తూకం చేపట్టాలి

... కొనుగోలులో వేలిముద్ర నిబంధనలు సడలించాలి
.. పంట సాగును పరిగణలోకి తీసుకోవాలి
.. మొక్కజొన్న 14 శాతం మ్యాచర్, 6శాతం ఫారెన్ మ్యాటర్
..... నిబంధనల సడలింపుతో రైతులకు ఊరాట
.... మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**రాయికల్ పట్టణం, నవంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**
ఆహార ధాన్యాల అమ్మకంలో నిబంధనలతో కూడిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తూకం చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు జగిత్యాల జిల్లా రాయికల్ మార్కెట్ యార్డ్ ఆవరణలో మక్కల,వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు పలు సమస్యలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎకరా 18 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు నిబంధనలతో రైతులు నష్టపోతున్నారని ఎకరా 30 క్వింటాళ్లు దాన్యం కొనుగోలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాశానని అన్నారు ప్రభుత్వం పరిశీలించి 18 క్వింటాళ్ల నిబంధనను సడలించి ఎకరా 25 క్వింటాళ్లు కొనుగోలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు ఊరాట లభించిందన్నారు ధాన్యం అమ్మేందుకు రైతులకు వేలు ముద్ర నిబంధనలతో కౌలు వలస రైతులు ఇబ్బందులు పడతారని పాసుపుస్తకం, వ్యవసాయ శాఖ అధికారులు పంట సాగును పరిగణలోకి తీసుకొని ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు
అకాల వర్షానికి నేలకొరిగిన,ధాన్యం తడిసిన స్థానిక కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్ట వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తే ఎకరా 10 వేల చొప్పున నష్టపరిహారం అందిస్తుందన్నారు కొనుగోలు ప్రారంభమైనప్పటికీ తూకంలో జాప్యం జరుగుతుందని అధికారులు స్పందించి తక్షణమే తూకం చేపట్టాలన్నారు మొక్కజొన్న కొనుగోలులో ఆహార ధాన్యాల్లో సగటు నాణ్యత ప్రమాణాలు మొక్కజొన్న 14 శాతం మ్యాచర్, 6శాతం ఫారెన్ మ్యాటర్ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ మండల కాంగ్రెస్ నాయకులు కొయ్యేడి మహిపాల్రెడ్డి దాసరి గంగాధర్,తలారి రాజేష్,బత్తిని భూమయ్య, షాకీర్, జలంధర్ ,రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదం పై ఉలిక్కిపడ్డ యాలాల మండలం


## మిర్జాగూడ రోడ్డు ప్రమాదం లో ఎక్కువగా ఆ మండల వాసులు

**యాలాల నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్)**

వికారాబాద్ జిల్లా యాలాల మండలం లోని హాజీపూర్, లక్ష్మీనారాయణ పూర్, పేర్కంపల్లి గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. సోమవారం చేవెళ్ళ మీర్జాగూడ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం లో ఈ గ్రామాలకు చెందిన గ్రామస్థులు రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పాయారు. దీంతో ఆయా గ్రామస్థులు కుటుంబీకులు శోక సముద్రం లో మునిగి పోయారు. హాజీపూర్ గ్రామానికి చెందిన కుడుగుంట బందెప్ప, మరియు అతని భార్య లక్ష్మి ఇద్దరు ఈ రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయారు. లక్ష్మి కి ఆరోగ్యం బాలేనందున హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు బయలుదేరారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. వీరు అనాధలయ్యారు. పేర్కంపల్లి గ్రామానికి



చెందిన ఎల్లప్ప గౌడ్ తాండూర్ లో స్థిర పడ్డాడు. ఈతని ఒకే కుటుంబానికి చెందిన కుమార్తెలు ముగ్గురు కూడా ఈ రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయారు. వీరి



బాధ వర్ణనాతీతం. మరియు లక్ష్మినారాయణ పూర్ కు చెందిన గుర్రాల శ్రీనివాస్ రెడ్డి కుమార్తె అఖిలా రెడ్డి. ఈమె కూడా ఈ రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు విడిచింది. ఈమె నాగపూర్ లో అగ్రికల్చర్ బీయస్సి పూర్తి చేసి గచ్చిబౌలి లోని ఒక కళాశాల లో ఎంబీఏ మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తి అయ్యాక రెండు రోజుల సెలవులపై ఇంటికి వచ్చి ఈ రోజు



సోమవారం కళాశాల లో స్పోర్ట్స్ మీట్ ఉందని తాండూర్ నుండి 5 గంటలకు బస్సులో హైదరాబాద్ కు బయలుదేరింది. కానీ ఆమెను దురదృష్టం వెంటాడింది. ఈ ప్రమాదం లో ఆమె ప్రాణాలు కోల్పోయింది. దీంతో ఆయా కుటుంబీకులు, బంధువులు, ఆప్తులు శోక సముద్రం లో మునిగినారు. వీరి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆడికోవాలని ప్రజలు కోరుతున్నారు.

# "భూభారతి కొరకు" తాసిల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న "రైతులు -ఇక్కట్లు"

**రాయికల్ పట్టణం, నవంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి ద్వారా జూన్ లో ప్రారంభమై ఇప్పటివరకు ఏ ఒక్క అప్లికేషన్ క్లియర్ అయినట్టు రైతులకు తెలుపకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు

ధరణి అనే పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగాళాఖాతంలో కలిపి భూభారతిని పోర్టల్ను బంగాళాఖాతంలో స్నానం చేయించి పోర్టల్ను ప్రారంభించారు కానీ ఇంతవరకు ఏ ఒక్కరి అప్లికేషన్ పూర్తి అయి ఆన్లైన్లో చూపించకపోవడం పట్ల రైతులు తీవ్ర ఇబ్బంది పడుతూన్నారు ఎందుకండీ ముఖ్యమంత్రి మీరు మంచి చేస్తారని మేము అనుకున్నాము కానీ తాసిల్ కార్యాలయం చుట్టు తిరాగాడంతోనే మా రోజు వారి సమయం అయిపోతుంది మరి ఏమి చేయడం అనేది ప్రశ్నర్థకంగా మారింది ఏ తాసిల్ కార్యాలనుకు వెళ్లిన తాసిల్దార్ ఆఫీసు సిబ్బంది రైతులపై మాటలతో విరుచుకుపడుతున్నారు మరి మేము ఎక్కడికి వెళ్ళడం




మరి కాదు అని చెప్తే మా దారిన పోతాం కానీ ప్రజలను రైతులను మోసం చేస్తే నీకు వచ్చే లాభం ఏంటీ జూన్ మొదటి వారంలో రెవిన్యూసదస్సులు ఏర్పాటు చేసి ఆగస్టు 15 లోపు పూర్తి చేసి ఎవరి భూములైన ఆన్లైన్లో చూసుకోవచ్చని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు కానీ లాభమేంటి ప్రభుత్వం కు ప్రజలకు వారతిగా ఉండే రెవిన్యూ అధికారులు ప్రభుత్వానికి సహకరించడలేదు రైతులు లంచాలు ఇచ్చుడానికి సిద్ధంగా ఉన్నా అట్టి లంచాలు తీసుకొని ఇంతవరకు భూములు ఆన్లైన్లో కావడం లేదు మరి ఎందుకు మరి రైతులు ఏం చేయాలి ఎందుకంటే రెవెన్యూ అధికారులే సహకరించకుంటే మరి ఎక్కడికి తాసిల్దార్ వద్దకు పోయి అడిగితే తాసిల్దార్ పట్టించుకోవడం లేదు రైతులపై విరుచుకుపడుతూ మాకు ఈ ఒక్క పని లేదు ఎన్నో పనులతో కూడుకున్న ఈ తహసిల్ కార్యాలయం అని తాసిల్దార్ రైతులపై తన ప్రతాపాన్ని చూపిస్తున్నారు దీనిపై ముఖ్యమంత్రి ఇప్పటికైనా భూభారతిని ఏవిధంగా రెవెన్యూ అధికారులతో చర్చించి ఇది ముందుకు పోవాలంటే అనేది మరి ఏం చేయాలి అని రెవెన్యూ అధికారులతో సలహాలు తీసుకొని గ్రామాలలో రెవెన్యూ అధికారులు కూడా ఇప్పుడు వచ్చారు కానీ పనులు మాత్రం శూన్యం రెవెన్యూ అధికారుల వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డినీ అభాష్పాలవుతుంది అందుకే రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపి ప్రభుత్వం ఈతేదీ లోపల అయిపోయేటట్లు చూడాలని తెలంగాణ రైతులు ముఖ్యమంత్రి ని కోరుతున్నారు



# అయోధ్య, అల్లిపురం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రాయికల్ పట్టణం,నవంబర్ 03, ( రిపబ్లిక్ న్యూస్)**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అల్లిపూర్ పరిధిలోని అల్లిపూర్, అయోధ్య , గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఛైర్మెన్ యాదవనేని రాజలింగం, మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ , ఆర్ ఐ దేవదాస్ , పాలకవర్గ సభ్యులు బత్తుల మహదేవయ్య, పిడుగు రాంరెడ్డి, పిడుగు రాజారెడ్డి, ఏనుగు జితేందర్ ,సెక్రటరీ ఉపేందర్ , ఏఈఓ సతీష్ , సంఘ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ,మరియు రైతులు పాల్గొన్నారు.



# ఆటోకు డబ్బులు లేక తల్లిని ఎత్తుకొని ఆస్పత్రి దారి పట్టిన కొడుకు

## .. మానవత్వం చాటుకున్న జగిత్యాల ఎమ్మెల్యే

**రాయికల్ పట్టణం, నవంబర్ 03,( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా తన ఆకలిని తట్టుకున్న ఓ కొడుకు కన్నతల్లి కాళ్ల నొప్పితో విలవిలలాడటం మాత్రం తట్టుకోలేకపోయాడు, జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన దీపక్ కొంతకాలంగా నిజాంబాద్ లో లేబర్గా పనిచేస్తున్నాడు, కూలిగా పనిచేస్తూ తల్లిని పోషిస్తున్న దీపక్ తల్లి బాలమ్మ(68) సంవత్సరాలు ఆరోగ్యం క్షీణించడంతో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ట్రీట్మెంట్ ఇప్పించేందుకు సోమవారం జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చాడు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం ఉండటంతో నిజామాబాదు నుండి బస్సులోనే తల్లిని జగిత్యాలకు తీసుకువచ్చాడు, బస్టాండుకు చేరుకున్నాక హాస్పిటల్కు తీసుకొని వెళ్లేందుకు ఆటోడ్రైవర్ 50 రూపాయలు అడగగా రిటర్న్ బస్సు చార్జీలకే సరిపోను మాత్రమే జేబులో ఉండగా తల్లిని ఒడిలో ఎత్తుకొని ఆస్పత్రి వైపు నడవసాగాడు, అదే సమయంలో అటుగా వెళుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారిని గమనించి చలించి పోయారు, వెంటనే తన కారులో వారిని ఆసుపత్రికి తరలించి తల్లికి తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు చికిత్స పూర్తయ్యాక తల్లి కొడుకును తిరిగి బస్టాండ్ వద్దకు చేర్పించారు.

# ఆందోల్ ఉప తా హసిల్దార్ ను బదిలీ చేయాలి

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి**

ఆందోల్ నియోజకవర్గం లో ఆందోల్ మండలం విధులు నిర్వహిస్తున్న మధుకర్ రెడ్డి గారిని తక్షణమే బదిలీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆందోల్ అసెంబ్లీ అధ్యక్షుడు ఏం బుచ్చయ్య డిమాండ్ చేయడం జరుగుతుంది ఎందుకు అనగా ఆయన ఒక అధికారి కానీ సామాన్యులకు ఒక రీతిలో పెట్టుబడిదారులకు ఒకరితో పనిచేయడం పెద్ద సమస్యగా మారింది నియోజవర్గంలో ఎవర్ని అడిగినా చెప్తారు ఆయన వృత్తిలో ఏం చేస్తున్నాడు వృత్తి తర్వాత ఏం చేస్తున్నాడు ఎందుకంటే ఒక ప్రజాస్వామ్యమైనా వృత్తిలో ఉండి తేజ ప్రజలకు మోసం చేయాలని ఆలోచన ఎలా వస్తుందో అర్థం కావడం లేదు కుప్పలు కుప్పలుగా ప్రజా సమస్యల గురించి ఇచ్చినటువంటి అప్లికేషన్లు ఎన్నో ఉన్నప్పటికీ ఆయన నోటి మాటలతో తీపి కబుర్లతో సాగనంపడం ఆయన ఆనవాయితీగా మారింది దేనికి ఒక మాఫియా తయారయింది అదే మాఫియా రియల్ ఎస్టేట్ మాఫియా ఎందుకంటే వాళ్లు డబ్బులు ఇయ్యగానే పనులు అయిపోతాయి డబ్బులేని పేద పనులు అలాగే ఉంటాయి ఈ యొక్క నిదర్శనం ఇలా కాకుండా ఉండాలంటే ప్రతిపక్షాలు వామపక్ష పార్టీలన్నీ ఏకమై తిరగబడి పోరాటం చేసిన రోజే అందరికీ సమానమైన హక్కులు జరుగుతాయని నిత్యం ఎమ్మార్వో ఆఫీస్ కు వస్తున్న ప్రజలు వినిపిస్తున్న గలం



# బి ఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం ఎర్రగడ్డ డివిజన్లో ప్రచారం నిర్వహించిన ఓం ప్రకాష్ టీం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3( రిపబ్లిక్ న్యూస్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు ఎర్రగడ్డ డివిజన్ లోని %దీ=ూ% అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గారిని కారు గుర్తుకుఓటు వేసి గెలిపించాలని గడప గడప కు ప్రచారం నిర్యహించి గత ప్రభుత్వంలో గడపగడపకు సంక్షేమ పథకాలు ఏ విధంగా వస్తుం డే ఇప్పుడు ఎందుకు రావడం లేదు ఒక్కసారి ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం వచ్చింది కాబట్టి కెసిఆర్ గారు కళ్యాణ లక్ష్మి ఇచ్చి అన్న నిలిచాడు షాదీ ముబారక్ ఇచ్చి భయ్యా అయ్యా రూ రైతన్నలకు సకాలంలో వ్యవసాయానికి పెట్టుబడి కింద విడుదల చేస్తూ ఒక పెద్దన్నగా నిలిచాడు అదే కాకుండా 59 సంవత్సరాలలోపు ఏ ఒక్క రైతు చనిపోయిన ఐదు లక్షల రైతు బీమా పథకం కెసిఆర్కే దక్కింది చెప్పనటువంటి హామీలు ఎన్నో చేసి చూపించిన ఘనత కెసిఆర్కే దక్కుతుందని సింగారం ఓం ప్రకాష్ నాయవాది, తెలంగాణ ఉద్యమకారుడు. అన్నారు ఈ కార్యక్రమంలో మరియు చిన్నగల్ల గిరిబాబు,

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆకాశ దీపోత్సవం





**కోరుట్ల టౌన్, నవంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని అతి పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో కార్తీక మాసం సంధర్బంగా సోమవారం సాయంత్రం ఆకాశ దీపోత్సవం (నక్షత్ర దీపం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు: బీర్నంది నర్సింహా చారి, ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ , ఈవో ఎం.విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయాలి : తహసిల్దార్



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 03 ప్రజా రిపబ్లిక్ న్యూస్**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయాలని తహసిల్దార్ పార్వతి అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో మండలంలోని విఆర్ఓ, సర్వేర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నుంచి ప్రజల ద్వారా వచ్చిన సమస్యలతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారి సమస్యలపై దృష్టి సాధించాలన్నారు. భూ సమస్యలపై వెంటనే స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో డిటి రామ్మూర్తి, మండలంలోని విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా కేదారి నోములు





**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 03 ప్రజా రిపబ్లిక్ న్యూస్** మండల వ్యాప్తంగా కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని కేదారి నోములను సాంప్రదాయబద్ధంగా చేశారు మండల కేంద్రమైన చౌడేపల్లి లో గల శ్రీ అభీష్టత మృత్యుంజయ స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా ఉదయాన్నే ఆలయ ప్రధానార్చకులు రాజశేఖర్ దీక్షితులు మహేశ్వర్ కుమారస్వామి ఆధ్వర్యంలో అభిషేకము అలంకరణ నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కేదారి నోములు నోముకున్నారు. ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు నోము యొక్క వ్రతాన్ని తెలిపి పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు లబ్ధి చేకూరేలా ధాన్యం కొనుగోలు జరపాలి

## జిల్లా లో నేటికి 26,391 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 ( రిపబ్లిక్ న్యూస్)** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో నాగసానిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ,రైతులకు మద్దతు ధర చెల్లించి ,రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.నేటికి 26,391 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు వర్షాల నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు వంటి అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గారి విజయం ఖాయం

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 3 ( రిపబ్లిక్ న్యూస్)**



జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ మాగంటి సునీత గారి విజయం ఖాయమని మెదక్ జిల్లా వాసులైనటువంటి బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ పైతర గ్రామానికి చెందిన మాట్లాడుతూ దేశంలోనే 29 రాష్ట్రాల్లో అభివృద్ధి పథంలో అగ్ర గ్రామీ స్థానంలో నిలబెట్టిన ఘనత కెసిఆర్ కు దక్కుతుంది ఎందుకంటే ఈ దేశంలో కానీ రాష్ట్రంలో కానీ ప్రజలు బాగుండాలి అందులో మనం బాగుండాలి ఎందుకంటే దేశంలో ఎక్కడా లేనటువంటి అనేక రకాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దళిత బంధు బీసీ బందు ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ పల్లె ప్రగతి వనాలు స్మశాన వాటికలు సి సి బి టి రోడ్లు కులానికి అనుకూలంగా కుల వృత్తులకు ఆధారంగా వారి యొక్క ఫన్నీ వారికి అప్పగించడంలో పూర్తి బాధ్యత వహించడం అలాంటివే కాకుండా ఎలక్షన్ టైం లో ఇచ్చినటువంటి వి కాకుండా అదనపుగా ప్రజలకు ఏమి కావాలి అని ఆలోచన చేసి ఇంటింటికి మంచినీటి సదుపాయం తెలంగాణ రాష్ట్రానికి మొత్తం వ్యవసాయానికి నీటి సదుపాయం ఇలా చెప్పుకుంటా పోతే అనేక సమస్యలు పరిష్కరించిన ఒక విధేయుడిగా మిగిలిన వ్యక్తి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి గుండెల్లో

# ప్రైవేట్ శక్తులారా ఖబర్దార్

**గుడిసెలను తొలగించడం పిరికిపందల చర్య**

**సోత్రియ భూములు పేద ప్రజలకే దక్కాలి**

**తొలగించిన గుడిసెను నిలబెట్టి తీరుతాం**

**అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు**



జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకు వినతి పత్రం అందజేస్తున్న అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి, సిపిఎం, పట్టణ పేదల సంఘం, సిపిఐ నాయకులు



కూడేరు అఖిల్ భారత రైతు కూలీ సంఘం కోశాధికారి రాయుడు



అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ



అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 03, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా కూడేరు మండలం బ్రాహ్మణపల్లి పొలం లో 2 వేల మంది పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నారు. వీటిని జీర్ణించుకోలేని పెత్తందారులు, పోలీసులు, ప్రైవేట్ సైన్యం అర్ధరాత్రి చీకటిలో వచ్చి దాడులు చేసి జెసిబిలతో పేద గుడిసెలను తొలగించారు. దీంతో రెండు వేల మంది పేద ప్రజలు నిరాశ్రులయ్యారు. నెల రోజులుగా బ్రాహ్మణపల్లిలో దాదాపు పది ఎకరాల పొలంలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. గత నెల 29న ఇది జీర్ణించుకోలేని పోలీసులు, ప్రైవేట్ సైన్యం అర్ధరాత్రిలో వచ్చి నిర్ధాక్షణంగా గుడిసెలను తొలగించారు. ఏడు జెసిబిలతో పోలీసులు ప్రైవేటు సైన్యం కలిసి నివాసం ఉన్న పేద ప్రజల గుడిసెలను తొలగించి నేలమట్టం చేశారు. అందులో భాగంగా సోమవారం అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కూడేరు మండలం బ్రాహ్మణపల్లిలో నెల రోజులుగా పేద ప్రజలు గుడిసెలేసుకొని నివాసమున్నారు. గత నెల 29న అర్ధరాత్రిలో పోలీసులు పెత్తందారి శక్తులు కుమ్మక్కై మొత్తంగా చీకట్లో దిక్కుమక్కు లేని ప్రజలపై దుర్మార్గమైన దాడి చేయడం హేయమైన చర్యని మండిపడ్డారు. దీన్ని రైతు కూలి సంఘం తరపున ఖండిస్తున్నామన్నారు. జరిగిన దాడి సంఘటనపై ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల గుడిసెలను తొలగింపు పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. అందులో భాగంగా పట్టణంలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఎన్నికల సందర్భంలో వాగ్దానాలు చేశారన్నారు. మరి దాన్ని అమలు చేసి తీరుతామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం అనంతపురంలో బహిరంగ సభ సూపర్ సిక్స్-సూపర్ హిట్ అని మాట్లాడి పోయారన్నారు. ఇదేనా మీ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అనే మండిపడ్డారు. పేద ప్రజలైన 2వేల మందిని నిరాస్రాయులను చేయడమేనా మీ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అని తనదైన శైలిలో హెచ్చరించారు. పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను జీర్ణించుకోలేకనే ఏడు జెసిబిలతో అర్ధరాత్రి సమయంలో దాడి చేసి తొలగించారన్నారు. అయితే సోత్రియ భూముల్లో తొలగించిన గుడిసెలను తిరిగి

వేసి నిలబెట్టి తీరుతామని అఖిల భారత రైతు కూలీ సంఘం పేర్కొంది. ఖబర్దార్ ప్రవేట్ శక్తులారా... పేద ప్రజల గుడిసెల జోలికి వస్తే పోరాటం చేసి గుడిసెలను కాపాడుకుంటామని హెచ్చరించారు.

### ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ఉద్యమానికి శ్రీకారం చుట్టాం

రైతు కూలి సంఘం కోశాధికారి రాయుడు మాట్లాడుతూ ఈ నెల 4 న అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ఒక ఆకాంక్షతో ఉద్యమానికి శ్రీకారం చుట్టామన్నారు. నెల నుంచి పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్న వారిపై గత నెల 29న పోలీసు బలగాలు, గూండాలతో వేట కొడవళ్లను తీసుకొని వచ్చి మహిళలను దుర్భాషలాడి గుడిసెలలో ఉన్న సామాగ్రిని తీసుకోనికుండా వారికి అవకాశం ఇవ్వకుండా విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్యని వీటిని ఖండిస్తున్నామన్నారు. పేద ప్రజలపై



దాడి చేయడాన్ని రైతుకూలీ సంఘం ఖండిస్తోందన్నారు. డి.ఎస్.పి కార్యాలయానికి వెళ్లి స్టేషన్ బెయిల్ ఇవ్వండి అని అడిగితే మమ్మల్ని లోపల కూర్చోబెట్టి తమ వద్దనున్న మొబైల్ ఫోన్లను లాక్కున్నారన్నారు. రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్లో కనీసం కప్పుకోవడానికి దుప్పటి కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసారని ఆయన మండిపడ్డారు. హింసించి నిర్బంధించి ఐదు రోజులు పాటు మేము లేని సమయంలో జన సమూహం లేని కారణంగా దొంగగా వచ్చి పేద ప్రజల గుడిసెలను తొలగించడం బాధాకరమైన విషయమని హెచ్చరించారు. సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాలను కలుపుకొని మీ పతనానికి నాంది పలుకుతామన్నారు. బ్రాహ్మణపల్లి లో సోత్రియ భూములను పేద ప్రజలకు పంచేవరకు మీ గుండెల్లో నిద్ర పోతామని హెచ్చరించారు.

### భూ కబ్జా కూరల్లో ప్రభుత్వ భూమి

అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి సోత్రియ భూముల పై ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తున్నామన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సోత్రియ భూమి చెరువు పోరంబోకు కింద ఉందన్నారు. 1943లో ప్రైవేట్ ల్యాండ్ అని చెప్పి మాకు రికార్డులు ఉన్నాయని ప్రైవేటు వ్యక్తులు ఈ భూమిలోకి వస్తున్నారన్నారు. తహసిల్దార్ ఇచ్చిన రికార్డుల మేరకే తాము ఈ భూమిలోకి వస్తున్నామని తెలిపారన్నారు. అయితే అది ప్రభుత్వ భూమిని రైట్ ఇన్ఫర్మేషన్ ఆక్ట్ కింద ఇచ్చారని తెలిపారన్నారు. అందులో భాగంగా ఆర్డిఓ ప్రైవేట్ ల్యాండ్ అయితే కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకోవాలని తెలిపారన్నారు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకుంటామన్నారు. భూ కబ్జా కూరల్లో, ఉన్నత స్థాయిల వర్గాల్లో ఈ భూమి ఉందన్నారు. అయితే పాత రికార్డులను విచారణ చేయండని తెలియజేశారు.... వచ్చిన ఆర్డర్ ప్రకారమే గత నెల 29న అర్ధరాత్రిలో పేద ప్రజల పై ప్రైవేట్ సైన్యంతో బ్రాహ్మణపల్లి సోత్రియ భూమిని కబ్జా చేస్తున్నారని తెలిపారు. అర్ధరాత్రి ప్రైవేట్ వ్యక్తులు కత్తులతో వచ్చి మహిళలని చూడకుండా దాడి చేయడం వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీర నారాయణప్ప, కటారు రాజు, నాగరాజు, అంజి, వీరేంద్ర, లక్ష్మీదేవి, ఖాజాపీర్, శంషాద్, పొట్టేళ్ల వెంకటేష్, శోభ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో భక్తజనసందడి

**- అభిషేక ప్రియుడు...మహానందీశ్వరుడు**

**- భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర వ్రతాలు**

**- కళ్యాణ మండపంలో సామూహిక అభిషేకాలు**

**మహానంది, నవంబర్ 3, (రిపబ్లిక్ న్యూస్)**

కార్తీక మాసం, రెండవ సోమవారం సందర్భంగా మహానంది ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామున నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని ముందుగా కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా సామూహిక అభిషేకాలు, కేదారేశ్వర నోములు నోచుకున్నారు. స్థానిక కల్యాణ మండపం, నాగులకట్ట ప్రాంగణంలో ఆలయ వేదపండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర అవధాని, పండితులు, అర్చకులు భక్తుల చేత అభిషేకాలు, నోములు చేయించారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి వచ్చిన భక్తులు మహానందిలోని ధ్వజస్తంభం, నంది స్థూపం, నాగుల



కట్ట ప్రాంగణాల్లో కార్తీక దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్యలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. పలు ప్రాంతాలకు చెందిన వివిధ సేవా సంస్థల సమితి సభ్యులు తమ వంతు సేవలు అందించారు. ఉదయం నుంచి ప్రారంభమైన దర్శనం రాత్రి వరకు నిర్విరామంగా కొనసాగింది.





# మహా వైభవంగా జల హారతి

**- గంగాదేవికి విశేష పూజలు - వీక్షించిన వేలాది మంది భక్తులు**



**మహానంది, నవంబర్ 3,( రిపబ్లిక్ న్యూస్)** మహానంది క్షేత్రంలో కార్తీక మాసం, రెండవ సోమవారం పురస్కరించుకొని కోనేరు వద్ద రాత్రి జలహారతి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు చెందూరి రవిశంకర అవధాని, పండితులు, అర్చకులు ముందుగా గంగాదేవికి షోడశోపచార పూజలు చేసి ఫల, తాంబూలాలు సమర్పించారు. పండితులు, అర్చకులు దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇచ్చారు. గంగాదేవికి సౌభాగ్య ద్రవ్యాలను సమర్పించి పూజలను వైభవంగా జరిపారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరు వద్ద నిర్వహించిన జల హారతి పూజ కార్యక్రమాలను మహానంది ఆలయానికి వచ్చిన భక్తులు కనులారా తిలకించి ఆనందించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



